APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ | బుధవారం | 08 జులై 2026 | సంపుటి : 17 | సంచిక : 297 | పేజీలు : 12 | వెల : 5/-



పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనకు చర్యలు 2 లో..

## రిపోర్టర్లు కావలెను

తెలంగాణ, ఏపీ వ్యాప్తంగా 'నీలగిరి వార్త' దినపత్రి కలో పనిచేయడానికి రిపోర్టర్లు కావలెను. వివరాలకు 96765 49223 నంబర్‌లో సంప్రదించగలరు.

-ఎడిటర్

## 38 మందికి ఉరి, 11 మందికి లైఫ్!

- గుజరాత్ హైకోర్టు సంచలన తీర్పు
- 2008 వరుస బాంబు పేలుళ్ల కేసులో 38మందికి ఉరి
- మరో 11 మందికి యావజ్జీవ శిక్ష విధింపు
- ప్రత్యేక కోర్టు తీర్పును సమర్థించిన హైకోర్టు



**అహ్మదాబాద్, నీలగిరివార్త డెస్క్:**
దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన 2008 అహ్మదాబాద్ వరుస బాంబు పేలుళ్ల కేసులో గుజరాత్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ప్రత్యేక కోర్టు 2022లో విధించిన శిక్షలను సమర్థిస్తూ 38 మంది దోషులకు ఉరిశిక్షను, మరో 11 మందికి యావజ్జీవ కారాగార శిక్షను హైకోర్టు మంగళవారం ఖరారు చేసింది. ఈ కేసులో దాఖలైన

మిగతా 2వ పేజీలో..



## రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేషియా బంధం

- పార్లమెంటులో ప్రసంగించిన ప్రధాని నరేంద్ర మోడీ
- మోడీ పథకాలు కాపీకొట్టామన్న అధ్యక్షుడు
- మిత్రుల మధ్య కాపీరైట్ ఉండదంటూ మోడీ ఛమత్కారం



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
రామాయణ కాలం నుంచి భారత్–ఇండోనేసియాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఈ బంధాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లడానికి ఇరుదేశాలు కృషి చేస్తున్నాయన్నారు. అక్కడి పార్లమెంటులో మోదీ ప్రసంగిస్తూ.. ఇరుదేశాల మధ్య బలమైన సహకారం ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, శ్రేయస్సుకు దోహదపడుతుందన్నారు. ఇండోనేసియా ఎన్నికల వ్యవస్థను ఆధునీకరించడంలో సహాయపడటానికి, ప్రత్యేకమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్‌ల అభివృద్ధికి భారత్ సాయం చేస్తుందన్నారు. పహల్గాం ఉగ్ర ఘటన

మిగతా 2వ పేజీలో..



## సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

- 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశం
- సింగరేణికి రూ.75 వేల కోట్ల ఆదాయం
- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ, నీలగిరివార్త :**
తాడిచర్ల–2 బొగ్గు గనుల్ని సింగరేణికి ఇవ్వడానికి ప్రధాని మోదీ అంగీకరించినట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఆ బొగ్గు గనులకు సంబంధించి ఈ రోజే తాను సంతకం చేసినట్లు చెప్పారు. తాడిచర్ల–2లో 182 మి.టన్నుల బొగ్గు ఉత్పత్తికి అవకాశముందన్నారు. మరో 40–50 ఏళ్లపాటు బొగ్గు ఉత్పత్తి

మిగతా 2వ పేజీలో..

## రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు

- పరిపాలన వ్యవస్థ పూర్తి స్థాయిలో డిజిటలైజేషన్
- సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు ఉపయుక్తం
- కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఆన్‌లైన్‌లోనే జీతాల చెల్లింపులు
- ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ ఆదేశాలు



**హైదరాబాద్, నీలగిరివార్త :**
పరిపాలనలోమరింత పారదర్శకతకు డిజిటల్ గవర్నెన్స్ దిశగా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఇందుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడంతో పాటు అవసరమైన చట్టాలను రూపొందించాలని ఆదేశించారు. మంగళవారం ఎంసీఆర్ హెచ్ఆర్డీలోని బోధి పెవిలియన్‌లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన సేవలను అందించడంతో పాటు సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటో తారీఖున జీతాలు అందించేందుకు వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పరిపాలన వ్యవస్థను పూర్తి స్థాయిలో డిజిటలైజ్ చేస్తూ 'డిజిటల్ గవర్నెన్స్' దిశగా చట్టాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు

మిగతా 2వ పేజీలో..



## పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

ఈసి నోటీసులపై ఢిల్లీ హైకోర్టులో కవిత పిటిషన్

పార్టీ పేరు మార్చుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు.

2 లో..

## కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ

- కెసిఆర్ వాదన సరైనదయితే .. ప్రాజెక్ట్ నిర్వహణ అప్పగిస్తాం
- కెటిఆర్, హరీష్‌రావు ఆర్థిక ఉగ్రవాదులని విమర్శలు
- పీపీపీలో సిఎం రేవంత్ విమర్శలు



2 లో..

## తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలే కీలకం

- మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని
- గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారం
- నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో సిఎం రేవంత్

## కడియంపై క్రమశిక్షణ చర్య తీసుకోవాల్సిందే

- నాకు తెలియకుండా ఎలా సమీక్షలు చేపడతారు
- మంత్రిగా తన శాఖలో జోక్యం చేసుకోవడం ఏమటి
- సిఎం రేవంత్‌కు లేఖ రాసిన మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్, నీలగిరివార్త :**
స్టేషన్ ఘన్‌పూర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీరుపై దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాశారు. దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్న నన్ను , నా కార్యాలయాన్ని పూర్తిగా విస్మరించి, ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా కడియం శ్రీహరి కమిషనర్ ఆఫీస్‌లో అధికారిక సమీక్షా సమావేశం నిర్వహించారని ఆమె ఫిర్యాదు చేశారు. మాస్టర్ ప్లాన్లు, శాఖాపరమైన నివేదికలపై ఆదేశాలు జారీ చేయడం మంత్రి పరిధిలోని అంశమని, అలాంటప్పుడు ఒక ఎమ్మెల్యే దేవాదాయ శాఖ అధికారులను పిలిచి ఎలా ఆదేశిస్తారని సురేఖ ప్రశ్నించారు. కడియం శ్రీహరి చర్య ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో అనుచిత సంప్రదాయానికి

మిగతా 2వ పేజీలో..

## భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

- పదేళ్లపాటు అమలు చేయాలని నిర్ణయం
- జనవరి 6లోగా రుణం తీసుకున్న వారికి రుణమాఫీ అమలు
- ల్యాండ్ పూలింగ్‌కు అంగీకరించని వారిపై భూసేకరణ కత్తి
- ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లింపు
- 63వ సీఆర్డీఏ సమావేశంలో సీఎం చంద్రబాబు కీలక నిర్ణయాలు



**అమరావతి, నీలగిరివార్త :**
సీఆర్డీఏ సమావేశంలో ఏపీ ప్రభుత్వం పలు కీలక నిర్ణయాలుతీసుకుంది. 2024 జూన్ నుంచి భూములిచ్చిన వారికి రూ.40వేలు కౌలు ఇచ్చేందుకు ఆమోదం తెలిపింది. భూములు ఇచ్చినప్పటి నుంచి 10ఏళ్లపాటు ఇది అమలు కానుంది. గ్రామకంఠాల్లో భూమి కోల్పోతున్న వారికి ఏటా రూ.10వేలు ఇచ్చేందుకు అనుమతిని ఇచ్చింది. కొత్తగా పూలింగ్ జరిగే గ్రామాల రైతులకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది జనవరి

మిగతా 2వ పేజీలో..

## ప్రజలకు మెరుగైన సేవలు

- రూ.360 కోట్లతో రెవెన్యూ శాశ్వత భవనాలు
- 10 ఆర్డీవో, 107 ఎమ్మార్వో, 53 సబ్ రిజిస్ట్రార్ భవనాల నిర్మాణం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
రాష్ట్రంలో రెవెన్యూ పరిపాలనను మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజలకు ఆధునిక, గౌరవప్రదమైన సేవలు అందించాలనే లక్ష్యంతో దశలవారీగా తహసీల్దార్, ఆర్డీవో, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం వేగవంతం చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార / పౌర సంబంధాల శాఖ మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భవనాల నిర్మాణాలపై మంగళవారం నాడు అధికారులతో మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలివిడతలో అద్దె భవనాలు, శిథిలావస్థలో ఉన్న 107 తహ సీల్దార్ కార్యాలయాలు, 10 ఆర్డీవో కార్యాలయాలకు 263 కోట్ల రూపాయిలతో అలాగే స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి రూ.97 కోట్ల రూపాయిలతో 48 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాలు, నిజామాబాద్,

మిగతా 2వ పేజీలో..

## హ్యామ్ రోడ్ల నిర్మాణంతో మారనున్న రూపురేఖలు

- గతంలో ఎప్పుడూ లేనంతగా రోడ్ల నిర్మాణాలు
- గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యం
- రోడ్లు,భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెల్లడి



**హైదరాబాద్, నీలగిరివార్త :**
తెలంగాణ రాష్ట్ర రహదారుల నెట్‌వర్క్‌ను గతంలో ఎప్పుడూ లేనంతగా అత్యద్భుతంగా అభివృద్ధి చేయబోతున్నామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రకటించారు. ఇటీవల సిఎం హ్యా రోడ్లకు శంకుస్థాపన చేయడంతో రాష్ట్ర రోడ్ల స్వరూపం మారబోతోందని అన్నారు. ఈ ప్రాంత ప్రజలతో తనకు ప్రత్యేకమైన, వెలకట్టలేని అనుబంధం ఉందని.. గతంలో ప్రజలు తమ సొంత డబ్బులు ఖర్చు పెట్టుకొని మరి తనను ఎంపీగా గెలిపించారని

మిగతా 2వ పేజీలో..

## 10న రైతు ఆశీర్వాద సభ

- రద్దయిన చోటే తిరిగి నిర్వహణ
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి తుమ్మల



గత నెలలో రద్దయిన రైతు ఆశీర్వాద సభను తిరిగి ఈ నెల 10న నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

2 లో..

## రిటైర్డ్ టీచర్ ఆత్మహత్య

- 33 పేజీల సూసైడ్ నోట్ స్వాధీనం
- జనగామ జిల్లాలో ఘటన
- సూసైడ్ నోట్‌లో పలువురి పేర్లు
- తన చావుకు బావమరుదులు కారణమని వెల్లడి



2 లో..

## ప్రియుడితో కలసి భర్తను చంపిన భార్య

- భర్త కనిపించడం లేదంటూ ఫిర్యాదు
- గుట్టురట్టు చేసిన మియాపూర్ పోలీసులు
- మహారాష్ట్ర సరిహద్దులో శవం పూడ్చివేత
- ఏడు నెలల తర్వాత వెలుగులోకి అసలు నిజాలు




2 లో..

# పార్టీ పేరుమార్పుపై న్యాయ పోరాటం

## ఈసి నోటీసులపై ఢిల్లీ హైకోర్టులో కవిత పిటిషన్



**న్యూఢిల్లీ, నీలగిరివార్త :** పార్టీ పేరు మార్చుకోవాలంటూ కేంద్ర ఎన్నికల సంఘం ఇచ్చిన నోటీసులపై కల్వకుంట్ల కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. పార్టీ ఖరారుపై కల్వకుంట్ల కవిత దిల్లీ హైకోర్టులో న్యాయ పోరాటానికి దిగారు. తెలంగాణ రక్షణ సమితి పేరు తన పార్టీకి కేటాయించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తమ పార్టీ పేరును ఖరారు చేయడానికి ఎన్నికల సంఘం అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జూన్ 23న లేఖ పంపిందని పిటిషన్‌లో పేర్కొన్నారు. తమకు ప్రత్యామ్నాయమైన పార్టీ పేర్లు చెప్పాలి తప్ప.. టీఆర్ఎస్ వచ్చే విధంగా ఎలాంటి పేరు ఉండొద్దని ఈసీ తెలిపిందని కోర్టు దృష్టికి తెచ్చారు.

# పోలీస్ శాఖలో అవినీతి నిర్మూలనకు చర్యలు

## ప్రలోభాలకు లొంగవద్దని పోలీసులకు డిజిపి హెచ్చరిక



**ఖమ్మం, నీలగిరివార్త :** పోలీస్ వ్యవస్థలో అవినీతిని నిరోధించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ వ్యాఖ్యానించారు. ప్రలోభాలకు లొంగవద్దని సిబ్బందిని కోరుతున్నామని అన్నారు. మంగళవారం ఖమ్మం జిల్లాలో డీజీపీ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఖమ్మం కమిషనరేట్‌లో సిబ్బంది పనితీరుపై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాల పర్యటనలో భాగంగా ఖమ్మం కమిషనరేట్‌కి వచ్చానని తెలిపారు. ఖమ్మం తెలంగాణ రాష్ట్రానికి ముఖద్వారంగా ఉందని వ్యాఖ్యానించారు. ఖమ్మం జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై సమీక్షించానని పేర్కొన్నారు. గత మూడేళ్లుగా జరుగుతున్న నేరాలపై సమీక్షించామని డీజీపీ తెలిపారు. సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నామని చెప్పారు. 6500 మంది అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించామని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించామని అన్నారు. ప్రతి రోజూ 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సిబ్బంది పనిభారంపై చర్చించామని చెప్పుకొచ్చారు. ఏఐపై సిబ్బందికి ప్రత్యేకమైన శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నారు. స్మగ్లర్లపై చాలా కఠినంగా చర్యలు తీసుకుంటామని డీజీపీ హెచ్చరించారు. ఛత్తీస్‌ఘడ్, ఏపీ, ఒడిశా రాష్ట్రాల నుంచి ఫెడ్లర్లు వస్తున్నారని అన్నారు. సరిహద్దుల్లో గట్టి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సైబర్ క్రైంపై గట్టి నిఘా ఉంచామని వెల్లడించారు. సోషల్ మీడియాలో అసాంఘిక కార్యకలాపాలను ప్రచారం చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా ఉంచామని తెలిపారు. ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ బ్యూరో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబోతున్నామని వివరించారు. ట్రాఫిక్ సిస్టమ్‌ను మెరుగుపరిచేందుకు ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్‌ను తీసుకువస్తున్నామని వెల్లడించారు. హైవేలపై అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాహనాలను పార్కింగ్ చేస్తున్నారని.. దీనివల్ల ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని డీజీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు.

# 10న రైతు ఆశీర్వాద సభ

**ఖమ్మం, నీలగిరివార్త :** గత నెలలో రద్దయిన రైతు ఆశీర్వాద సభను తిరిగి ఈ నెల 10న నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం మరో భారీ బహిరంగ సభకు సిద్ధమైంది. 10వ తేదీన ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో ప్రతిష్టాత్మక 'రైతు ఆశీర్వాద సభ' నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రారంభం కానున్న ఈ భారీ సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సభాస్థలాన్ని స్వయంగా పరిశీలించారు. సభకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను రికార్డ్ స్థాయిలో అందజేసిందని కీలక వ్యాఖ్యలు చేశారు. కేవలం ఏడు రోజుల్లోనే ఏకంగా 7,491 కోట్ల రూపాయలను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేశామని ఆయన స్పష్టం చేశారు.

# ప్రియుడితో కలిసి భర్తను చంపిన భార్య

**హైదరాబాద్, నీలగిరివార్త :** ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసిన భార్య, ఏమీ తెలియదన్నట్లుగా మిస్సింగ్ కేసు పెట్టింది. భర్త కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసుల దర్యాప్తులో విస్తుపోయే నిజాలుబయటపడ్డాయి.నగరంలోని మియాపూర్‌లో ఈ దారుణం జరిగింది. కట్టుకున్న భర్తను ప్రియుడితో కలిసి భార్య అత్యంత కిరాతకంగా హత్య చేసింది. ఆ తరువాత భర్త కనిపించడం లేదంటూ గతేడాది నవంబర్‌లో పోలీసులకు ఫిర్యాదు చేసింది. మియాపూర్ పోలీసులు.. ఏడు నెలల తర్వాత ఈ కేసులో భార్యే హంతకురాలిగా పోలీసులు తేల్చారు. భర్తను భార్యే హత్య చేసి ఆపై కనిపించడం లేదంటూ నాటకం ఆడినట్లు పోలీసులు గుర్తించారు. దర్యాప్తులో భాగంగా భార్య కాల్ రికార్డ్సను, సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈ క్రమంలో ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు. భర్తను చంపి మృతదేహాన్ని మహారాష్ట్ర బోర్డర్ వరకు తరలించి పూడ్చిపెట్టినట్లు పోలీసులు తెలిపారు. స్థానిక పోలీసుల సహాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. మృతుడు పెంటేష్(45)గా గుర్తించారు. తన ప్రేమ వ్యవహారానికి భర్త అడ్డుగా ఉన్నాడనే కారణంతో వెంకటేష్‌ను హత్య చేసినట్లు పోలీసుల విచారణలో భార్య అంగీకరించింది. ప్రస్తుతం నిందితురాలిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమె ప్రియుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు.

# రిటైర్డ్ టీచర్ ఆత్మహత్య

## 33 పేజీల సూసైడ్ నోట్ స్వాధీనం

**జనగామ, నీలగిరివార్త :** జిల్లాలో రిటైర్డ్ ఉపాధ్యాయుడి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. జనగామ పట్టణంలోని పూర్ణిమ కాలనీకి చెందిన పగిడిపల్లి మల్లయ్య అనేరిటైర్డ్ టీచర్ ఇంట్లో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. చనిపోయే ముందు తన చావుకు కారణమైన వారి పేర్లతో మల్లయ్య సూసైడ్ నోట్ రాశారు. మొత్తం 33 పేజీల సూసైడ్ నోట్‌ను రాసి చనిపోయారు. రిటైర్డ్ టీచర్ రాసిన నోట్‌లో బావమర్దులు గుంటి రత్నాకర్, మనోహర్ పేర్లు ఉన్నాయి. వీరిద్దరి వల్లే ఆత్మహత్య చేసుకుంటున్నట్లు మల్లయ్య లెటర్‌లో రాశారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలికి చేరుకున్నారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతుడు మల్లయ్య రాసిన సూసైడ్ నోట్ ఆధారంగా పోలీసుల విచారణ కొనసాగనుంది. మల్లయ్య మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలు

మొదటిపేజీ తరువాయి..

వరంగల్ జిల్లాల్లో డీఐజీ కార్యాలయాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మొత్తం భవనాల కోసం రెండు విభాగాలకు సంబంధించి 360 కోట్ల రూపాయిలతో పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు తెలిపారు. ఈ భవనాలన్నీ ఒకే నమూనాలో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేలా రూపొందిస్తామని చెప్పారు. వీటి నిర్మాణ బాధ్యతను తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అ÷–దదె భవనాల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితికి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఈ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. హౌసింగ్ అధికారులు జిల్లా స్థాయిలో రెవెన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని కొత్త భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలాలను గుర్తించి నిర్మాణ పనులను వేగంగా ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, రిజిస్ట్రేషన్ సేవలందించే కార్యాలయాలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉండేలా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నిర్మించబడతాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు.

# హ్యామ్ రోడ్ల నిర్మాణంతో మారనున్న రూపురేఖలు

మొదటిపేజీ తరువాయి..

ఆయన కృతజ్ఞతతో గుర్తుచేసుకు న్నారు. ఈ ప్రాంత బిడ్డగా ఇక్కడి సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకే రోడ్ల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ శ్రీకారం చుట్టామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల రూపురేఖల ను మార్చేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికతో ముందుకు వెళ్తోందని మంత్రి వివరించారు. మొత్తం రూ. 13,000 కోట్ల భారీ వ్యయంతో, 34 ప్యాకేజీల కింద, 6,092 కిలోమీటర్ల మేర విస్తరించిన 441 రోడ్లను హ్యామ్ విధానంలో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల నల్లగొండ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించుకున్నామని ఆయన గుర్తుచేశారు. ప్రమాదాలు లేని క్వాలిటీ రోడ్లుగా వీటిని తీర్చిదిద్దుతామని, రోడ్లు రద్దీగా ఉండే హైదరాబాద్ రూరల్ సర్కిల్ 1 / 2 ప్యాకేజీల్లోనే దాదాపు 30 రోడ్లను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు.

# గురుకులాల్లో పరిశుభ్రతకు పెద్దపీట

## అధికారులతో సమీక్షలో మంత్రి పొన్నం



**హైదరాబాద్, నీలగిరివార్త :** గురుకులాలు, హాస్టళ్లలో క్లీన్ అండ్ గ్రీన్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని ఉన్నతాధికారులకు రోడ్డు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. మంగళవారం ఆయా శాఖల ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెనూ తప్పనిసరిగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమంపై డీబీసీవోలు ప్రత్యేకదృష్టి పెట్టాలని సూచించారు. బీసీ స్టడీ సర్కిల్స్ బలోపేతానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇతర రాష్ట్రాల స్టడీ సర్కిల్స్ విధానాలపై అధ్యయనం చేయాలని ఆదేశించారు. జూలై 16 నుంచి కులవృత్తుల మేళా.. అన్ని కులాలకు సమాన అవకాశం కల్పి స్తామని స్పష్టం చేశారు. స్కిల్ డెవలప్‌మెంట్‌తో బీసీలకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించా లని అన్నారు. ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్స్‌పై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను కోరారు.

# కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ

## పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :** కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాజీ సీఎం కేసీఆర్‌కు ఓపెన్ ఛాలెంజ్ విసిరారు. కేసీఆర్ ఎప్పుడు లెటర్ రాస్తే.. అప్పుడే అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. కాళేశ్వరంపై అసెంబ్లీలో ప్రత్యేక చర్చ పెడదామని, ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఎంత సమయం మాట్లాడాలనుకుంటే అంత సమయం ఇస్తామని స్పష్టం చేశారు. ఒకవేళ కేసీఆర్ వాదనలో బలముందని రుజువైతే.. రాబోయే మూడేళ్ల పాటు కాళేశ్వరం ప్రాజెక్టు రిపేర్ల బాధ్యతను, మేజర్ కాంట్రాక్ట్‌ను కేసీఆర్‌కే అప్పగిస్తామని.. ఆయన ఇష్టం వచ్చిన వాళ్లకు ఆ కాంట్రాక్ట్ ఇచ్చుకోవచ్చంటూ సంచలన సవాల్ చేశారు. బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌లను 'ఆర్థిక ఉగ్రవాదులుగా రేవంత్ రెడ్డి అభివర్ణించారు. కేసీఆర్ కట్టిన ఇతర ప్రాజెక్టులను, ప్రజాభవన్, సెక్రటేరియట్లను తాము వాడుతున్నామని.. కానీ, కాళేశ్వరం విషయంలో గత ప్రభుత్వం ఏమీ చేయకపోవడం వల్లే అది నిరుపయోగంగా మారిందని మండిపడ్డారు. ప్రస్తుతానికి బ్యారేజీల్లో నీళ్లు నింపి ఎత్తిపోయాలని ఏ ఎక్స్‌పర్ట్స్ కమిటీ కూడా చెప్పలేదని రేవంత్ గుర్తుచేశారు. ఒకవేళ బలవంతంగా నీళ్లు నింపితే బ్యారేజీలు పూర్తిగా కూలిపోతాయని, భద్రాచలం నగరం మునిగిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి చుక్క నీరు తీసుకోకుండానే.. తాము అధికారంలోకి వచ్చాకవేల కోట్ల అప్పులు కట్టాల్సి వచ్చిందని రేవంత్ ఆవేదన వ్యక్తం చేశారు.

# 38 మందికి ఉరి, 11 మందికి లైఫ్!

మొదటిపేజీ తరువాయి..

అప్పీళ్లపై సుదీర్ఘ విచారణ అనంతరం న్యాయస్థానం ఈతీర్పును వెలువరించింది 2008, జులై 26న అహ్మదాబాద్‌లో కేవలం 70 నిమిషాల వ్యవధిలో 21 చోట్ల బాంబు దాడులతో ఉగ్రవాదులు విరుచుకుపడ్డారు.ఈ దాడుల్లో 56 మంది మరణించగా, 246 మంది తీవ్ర గాయాలపాలయ్యారు. ఆ తర్వాత సూరత్‌లో పేలని బాంబులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో మొత్తం 78 మందిపై విచారణ జరగగా, 2022లో ప్రత్యేక కోర్టు 49 మందిని దోషులుగా తేల్చి, 28 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఉరిశిక్ష అమలుకు హైకోర్టు ధ్రువీకరణ తప్పనిసరి కావడంతో రాష్ట్ర ప్రభుత్వం శిక్షల నిర్ధారణ కోసం హైకోర్టును ఆశ్రయించింది. జస్టిస్ అల్పేష్ కొగ్జే, జస్టిస్ సమీర్ దవేలతో కూడిన గుజరాత్ హైకోర్టు ధర్మాసనం గత రెండున్నరేళ్లుగా దాదాపు 248సార్లు అప్పీళ్లపై విచారణ జరిపి మంగళవారం తుది తీర్పు వెల్లడించింది. 38 మందికి మరణశిక్ష, 11మందికి జీవిత ఖైదు విధిస్తూ 2022లో ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన తీర్పును సమర్థించింది. కిందికోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. మృతుల కుటుంబా లకు రూ.10 లక్షలు, గాయపడినవారికి రూ.5లక్షల పరిహారం ఇవ్వాలని గుజరాత్ ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# తెలంగాణ అభివృద్ధిలో మహిళలు, పిల్లలే కీలకం

## నాచారంలో బాలామృతం ప్లాంట్ ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, నీలగిరివార్త :** తెలంగాణ సమాజ అభివృద్ధిలో మహిళలు, పిల్లల పాత్రే అత్యంత కీలకమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. నాచారంలో 20 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన బాలామృతం ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. గర్భిణీల నుంచి పిల్లలకు 6 ఏళ్లు వచ్చే వరకు పౌష్టికాహారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులందరికీ బ్రేక్‌ఫాస్ట్, లంచ్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. నాణ్యతను పరిశీలించేందుకు ప్రభుత్వ స్కూళ్లలోనే టీచర్లు కూడా బ్రేక్‌ఫాస్ట్, లంచ్ చేయాలని సీఎం నిర్ణయించారు. ఇక్కడ తయారు చేసే బాలమృతం ఇతర రాష్ట్రాలకు కూడా సరఫరా చేసే విధంగా ప్లాంట్ రూపొందిందని అన్నారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి ఆరేళ్లపాటు బాలామృతం పంపిణీ చేస్తామని ఈ సందర్భంగా సీఎం తెలిపారు. నాలుగైదు రాష్ట్రాలకు సరఫరా చేసేలా ఈ ప్లాంట్ అభివృద్ధి చెందుతుందన్నారు. పిల్లలకు ఓట్లు లేకపోయినా.. వారి భవిష్యత్ పట్ల తమ ప్రభుత్వానికి శ్రద్ధ ఉందని రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళల సంక్షేమంపై మాట్లాడుతూ.. ప్రజా పాలన వచ్చిన 48 గంటల్లోనే ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పించామని, దీనివల్ల పనిచేసే మహిళలకు నెలకు 10 వేల వరకు ఆదా అవుతోందని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లను మహిళల పేరు మీదే ఇస్తున్నామని.. త్వరలోనే హైదరాబాద్ సిటీలో లక్ష ఇందిరమ్మ ఇళ్లు కట్టి పేదలకు పంచుతామని సీఎం భరోసా ఇచ్చారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# సింగరేణికి తాడిచర్ల-2 బొగ్గు గనులు

మొదటిపేజీ తరువాయి..

చేయొచ్చన్నారు. 'ఇతర రాష్ట్రాల్లో సింగరేణి సంస్థ బొగ్గు వేలంలో పాల్గొనేలా చేస్తున్నాం. నైని కోల్ బ్లాక్‌లో 340 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇవి దాదాపు 30–35 ఏళ్లు సరిపోతాయి. నైని కోల్ బ్లాక్‌లో ఏటా 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కోసం సింగరేణికి అవకాశం కల్పించాం. బొగ్గు ఉత్పత్తితో సింగరేణికి రూ.75 వేల కోట్ల రెవెన్యూ వచ్చే అవకాశం ఉంది. తాడిచర్ల -2 బొగ్గుగనులను సింగరేణికి ఇవ్వాలని గతంలో చాలా మంది సీఎంలు లేఖలు రాసినా ప్రయోజనం లేకపోయింది. తన వంతుగా సింగరేణికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నా' అని కిషన్‌రెడ్డి తెలిపారు. దేశాభివృద్ధి విషయంలో సహకార సమాఖ్య విధానంతో అన్ని రాష్ట్రాలు కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని కిషన్ రెడ్డి అన్నారు.

# కడియంపై క్రమశిక్షణ చర్య తీసుకోవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

నాంది అని, ఇది కేవలం పరిపాలనా లోపం మాత్రమే కాదని,ఒక శాఖా మంత్రి అధికారాలను బహిరంగంగా ప్రశ్నించే కుట్ర అని ఆమె లేఖలో మండిపడ్డారు. గతంలోనూ ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలను రెచ్చగొట్టి తనపై కడియం శ్రీహరి దుష్ప్రచారం చేశారని కొండా సురేఖ ఆరోపించారు. ఇప్పుడు కూడా ఉద్దేశపూర్వకంగానే తన్ను నిర్లక్ష్యం చేస్తూ ఆయన తీసుకుంటున్న ఇలాంటి చర్యల వల్ల దేవాదాయ శాఖ అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయం నెలకొందని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ప్రజాప్రతినిధిగా ఉంటూ ప్రభుత్వ నిబంధనలను, మంత్రి అధికారాలను అతిక్రమించిన కడియం శ్రీహరిపై పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కొండా సురేఖ తన లేఖలో కోరారు. మంత్రిగా తనకు సమాచారం ఇవ్వకుండా కడియం దేవాదాయ శాఖపరమైన సమీక్ష నిర్వహించారని, ఆయన సమీక్షించడం పరిపాలనా వ్యవస్థకు విరుద్ధమని పేర్కొన్నారు. శాఖ మంత్రిగా అన్ని అధికారాలు తనకే ఉంటాయన్న సురేఖ.. కడియం వ్యవహారంపై పార్టీ, ప్రభుత్వ స్థాయిలో విచారణ చేపట్టాలని కోరారు.

# రాష్ట్రంలో డిజిటల్ గవర్నెన్స్ దిశగా అడుగులు

మొదటిపేజీ తరువాయి..

అందించడంతో పాటు సంక్షేమ పథకాలను నేరుగా లబ్ధిదారులకు చేర్చేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. వివిధ విభాగాలలోని కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, జీతాలు, బ్యాంక్ అకౌంట్ వివరాలను పూర్తిగా డిజిటలైజ్ చేయాలన్నారు. రాష్ట్రంలో దాదాపు 4800 కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలు ఉండగా.. ఇందులో 4300 ఏజెన్సీలు ఉద్యోగులకు ఈఎస్ఐ, పీఎఫ్ చెల్లించడం లేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లింపులు చేసినా, ఉద్యోగులకు సమయానికి జీతాలు చెల్లించడం లేదని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సీరియస్ గా ఉందని, అలాంటి ఏజెన్సీలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. డిజిటల్ గవర్నెన్స్ తో సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఒకటి నుంచి 5వ తేదీలోగా పారదర్శకంగా జీతాలు చెల్లింపులు జరిపేందుకు డిజిటల్ గవర్నెన్స్ ఉపయోగపడుతుందన్నారు. అందుకే పూర్తి వివరాలను డిజిటలైజ్ చేయాలని తెలిపారు.

# భూములు ఇచ్చిన రైతులకు 40వేల కౌలు

మొదటిపేజీ తరువాయి..

6లోగా రుణం తీసుకున్న వారికి ఈ మాఫీ అమలవుతుంది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన 63వ సీఆర్డీఏ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రి నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రెండో దశ పూలింగ్‌లో భూములిచ్చిన రైతుల గురించి చర్చించారు. రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, మంత్రుల కమిటీ సిఫారసు మేరకు వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై చర్చించారు. ఇనాం భూముల కోసం దేవాదాయశాఖకు రూ.159 కోట్లు చెల్లించేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అమరావతి 25 టౌన్‌షిప్‌ల్లో ఒక ఇంటర్నేషనల్ స్కూల్ ఉండేలా చూడాలని సీఎం దిశానిర్దేశం చేశారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ.. రాత్రిలోగా భూములివ్వనివారికి రేపు భూ సేకరణ అమలు చేస్తామన్నారు. ఇప్పటికే ల్యాండ్ అక్విజిషన్ నోటిఫికేషన్ 2.5 ఎకరాలకు అమలు చేస్తున్నామని తెలిపారు. రాజధాని అమరావతి అభివృద్ధి, రెండో దశ ల్యాండ్ పూలింగ్, రైతులకు యాన్యుటీ, వ్యవసాయ రుణమాఫీ, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు, వివిధ సంస్థలకు భూ కేటాయింపులు సహా తదితర అంశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపినట్లు నారాయణ వివరించారు. సమా వేశం అనంతరం మీడియాకు మంత్రి నారాయణ వివరాలు వెల్లడించారు. అదేవిధంగా ప్రతి ఏడాది జరీబు భూములకు ఎకరానికి రూ.5 వేల చొప్పున, మెట్ట భూములకు ఎకరానికి రూ.3 వేల చొప్పున యాన్యుటీ పెంపునకూ అథారిటీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలిపారు. గ్రామ కంఠాల్లో భూములు కోల్పోయిన వారికి ఏడాదికి రూ.10 వేల చొప్పున చెల్లించాలని నిర్ణయించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.

# రామాయణ కాలం నుంచి భారత్-ఇండోనేషియా బంధం

మొదటిపేజీ తరువాయి..

సమయంలో భారత్‌కు అండగా ఉన్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, భారత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టామని ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో అంతకుముందు చెప్పిన విషయాన్ని ప్రస్తావించిన మోదీ.. స్నేహితుల మధ్య 'కాపీరైట్‌లు' ఉండవని నవ్వుతూ వ్యాఖ్యానించారు. జకార్తాలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రబోవో మంగళవారం ఉదయం మాట్లాడుతూ.. ప్రధాని మోదీపై ప్రశంసలు కురిపించారు. ఎన్నో ఏళ్లుగా మోదీని నిశితంగా గమనిస్తున్నానని.. ఆయన చేపట్టిన అనేక కార్యక్రమాలు, పథకాలను కాపీ కొట్టానని అన్నారు. రెండు దేశాల్లో జనాభా ఎక్కువ ఉండడం, ప్రకృతి విపత్తులు వంటి సమస్యల నేపథ్యంలో వాటిని అధిగమించడానికి భారత్ అనుసరించే పద్ధతులను తాము కూడా పాటిస్తామన్నారు. మోదీ చేపట్టే కార్యక్రమాలలో దేనిపైనా కాపీరైట్ లేకపోవడం సంతోషంగా ఉందంటూ చిరునవ్వులు చిందించారు.

### మోడీకి అరుదైన గౌరవం

భారత ప్రధాని నరేంద్ర మోదీకి అంతర్జాతీయ వేదికపై మరోఅరుదైన గౌరవం దక్కింది. ఇండోనేసియా దేశం తమ అత్యున్నత పౌర పురస్కారమైన 'బింటాంగ్ ఆదిపూర్ణ రిపబ్లిక్ ఆఫ్ ఇండోనేసియా'అవార్డును ప్రధాని మోదీకి ప్రకటించింది. ఇరు దేశాల మధ్య దౌత్య, ఆర్థిక, ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ అందించిన విశేష కృషికి గుర్తింపుగా ఇండోనేసియా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

# ప్రాణాలను నిలబెట్టేందుకు పెద్ద మనసు.

## లక్ష్మణ్‌కు రూ.1 లక్ష అందజేసిన కిషన్ నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ రెండు కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని స్టేజ్-5 కిడ్నీ వ్యాధితో ప్రాణాలతో పోరాడుతున్న దేవరకొండ పట్టణానికి చెందిన గంగాపురం లక్ష్మణ్‌కు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నేనావత్ కిషన్ నాయక్ మానవత్వాన్ని చాటుతూ రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించారు. లక్ష్మణ్ ఆరోగ్య పరిస్థితి, కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సకు సుమారు రూ.15 లక్షలు అవసరమని తెలుసుకున్న కిషన్ నాయక్ వెంటనే స్పందించి తనవంతు సహాయంగా రూ.1,00,000ను బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా కిషన్ నాయక్ మాట్లాడుతూ, "ప్రాణాపాయ స్థితిలో ఉన్న లక్ష్మణ్‌కు మెరుగైన వైద్యం అందించడం మనందరి బాధ్యత. నా వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందిస్తున్నాను. ఆయన త్వరగా కోలుకుని ఆరోగ్యంగా తిరిగి రావాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, వైద్య ఖర్చులతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో కిషన్ నాయక్ అందించిన ఆర్థిక సహాయం తమకు ఎంతో అండగా నిలిచిందని, ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. లక్ష్మణ్ చికిత్సకు ఇంకా భారీ మొత్తంలో నిధులు అవసరమున్నందున



ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, దాతలు, యువత ముందుకు వచ్చి తమకు తోచిన సహాయం అందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడాలని కిషన్ నాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది:

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎస్ఐఆర్ కార్యక్రమంలో భాగంగా తన ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని బూత్ లెవెల్ ఆఫీసర్ (బీఎల్ఓ)కు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి భారత పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని, తమ ఓటు వివరాలను పరిశీలించుకుని అవసరమైనట్లయితే ఎన్యూమరేషన్ ఫారాన్ని పూర్తిగా నింపి నిర్ణీత గడువులోపు సమర్పించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటరు జాబితాలో పేరు సక్రమంగా ఉండటం ద్వారా మాత్రమే ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకోగలరని, అందువల్ల ఎవరూ నిర్లక్ష్యం చేయకుండా బీఎల్ఓలను లేదా సంబంధిత అధికారులను సంప్రదించి అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏ లు) ప్రజలకు ఎస్ఐఆర్ విధానంపై అవగాహన కల్పించి, ప్రతి అర్హుడి ఓటు జాబితాలో కొనసాగేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం



చేయడంలో ప్రతి ఓటు ఎంతో విలువైనదని, ప్రతి కుటుంబం ఈ ప్రక్రియలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మండల తహసీల్దార్ సంజీవ్ కుమార్, ఆర్ఐ కర్ణాకర్ రెడ్డి, బూత్ లెవెల్ ఆఫీసర్ కిషన్, ఎస్ఐఆర్ కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్, గ్రామ సర్పంచ్ నేనావత్ కవిత -- లచ్చిరాం, బీఎల్ఏ కొర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ అభివృద్ధిలో మరో ముందడుగు:







## 7వ వార్డులో రూ.80 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని 7వ వార్డులో రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణం జరుగుతున్న సీసీ రోడ్డుపై కాలినడకన పర్యటిస్తూ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్మాణ పనులు నాణ్యతతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. దేవరకొండ పట్టణ అభివృద్ధికి అవసరమైన రహదారులు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రతి వార్డులో అభివృద్ధి కార్యక్రమాలను దశలవారీగా చేపడుతూ దేవరకొండను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మున్సిపల్ కమిషనర్ రామ దుర్గారెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ గౌడ్ అధికారులు, పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ ( ఎస్ఐఆర్ ) ప్రక్రియలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త అప్రమత్తంగా ఉండాలి:

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**డిండి దేవరకొండ నీలగిరి వార్త**

డిండి మండలం, గుండ్లపల్లి గ్రామంలో భారత ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి బిఎల్ఎ లు మరియు ముఖ్య నాయకుల కోసం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత హాజరయ్యారు.?ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పిలుపునిచ్చారు.

**ప్రతి బూత్ పర్యవేక్షణ:**

ప్రతి బిఎల్ఎ మరియు బూత్ స్థాయి నాయకుడు తమ పరిధిలోని ప్రతి ఇంటిని సందర్శించి, ఓటరు జాబితాను నిశితంగా పరిశీలించాలని సూచించారు.

**బాధ్యతాయుత ప్రవర్తన:**

కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతి ఓటును కాపాడుకోవడం కార్యకర్తల ప్రాథమిక బాధ్యతని, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేశారు.

**అవగాహన:**

ఎస్ఐఆర్ ప్రక్రియలో దరఖాస్తులు, అభ్యంతరాల నమోదు వంటి సాంకేతిక అంశాలపై పూర్తి అవగాహన కలిగి ప్రజలకు సహాయం అందించాలని కోరారు. నల్లగొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయానికి ఈ ఓటరు నమోదు ప్రక్రియ పునాది అని




ఆయన అన్నారు.

**సన్మానం:**

ఎస్ఐఆర్ ప్రక్రియలో అత్యంత వేగవంతంగా ఓట్లను ఆన్‌లైన్ చేస్తున్న ప్రతిభావంతులైన బిఎల్ఎ లను ఎమ్మెల్యే మరియు డీసీసీ అధ్యక్షులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ ఎంఏ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల శశిధర్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, ఎస్ఐఆర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్ నాయక్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈరోజు నడిగూడెం మండల కేంద్రంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం మరియు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నగారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

**నడిగూడెం నీలగిరి వార్తా ప్రతినిధి:**

వీ-ఘా నడిగూడెం మండలం అధ్యక్షులు మొలుగూరి సైదులు మాదిగ అధ్యక్షతన జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. వీజుఖీ జాతీయ ప్రధానకార్యదర్శి డాక్టర్ కత్తి వెంకటేశ్వర్లు గారు, వీ-ఘా మండల ఇంచార్జ్ పాతకోట్ల నాగరాజు మాదిగ, ఏపూరి పర్వతాలు గారు, పాతకోట్ల శ్రీనివాస్ గారు, మాట్లాడుతూ,వర్గీకరణ ఫలాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి అని అన్నారు గత 32 సంవత్సరాలుగా వర్గీకరణ కోసం అలుపెరుగని ఉద్యమం చేస్తూ ఏబిసిడి వర్గీకరణ సాధించిన యోధుడు, వికలాంగుల ఆత్మగౌరవం, గుండెజబ్బుల ఆరోగ్య శ్రీ ప్రదాత, గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మీఖీ సూర్యాపేట జిల్లా కన్వీనర్ పందిటి నవీన్ కుమార్, వీ-ఘా నడిగూడెం గ్రామ అధ్యక్షులు దున్న వంశీ, వేణుగోపాలపురం అధ్యక్షులు లక్ష్మీనారాయణ, గంటేపంగు నమ్రుత్, నాగవరపు దయాకర్, గోపి, చరణ్, సిద్దు, అఖిల్ తదితరులు పాల్గొనడం జరిగింది.





## కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా శ్రీశైలం

**గట్టుపల్, నీలగిరి వార్తా ప్రతినిధి, జులై 7;**

కురుమ యువ చైతన్య సమితి (కేవైసీఎస్) రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నల్గొండ జిల్లా గట్టుప్పల్ మండల కేంద్రానికి చెందిన బండారి శ్రీశైలం కురుమను రాష్ట్ర అధ్యక్షుడు కుండే వెంకటేష్ కురుమ నియమించారు. ఈ మేరకు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. ఎల్బీనగర్ ఉపాధ్యక్షుడిగా పనిచేస్తున్న శ్రీశైలం సంస్థ విస్తరణ, యువతను సంఘటితం చేయడం, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనడాన్ని గుర్తించి రాష్ట్ర స్థాయి బాధ్యతలు అప్పగించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తెలిపారు. ఈ సందర్భంగా బండారి శ్రీశైలం మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర ప్రచార కార్యదర్శి పదవిని అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కురుమ యువత సంక్షేమం, సంస్థ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు.?ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి రావుల ఐలయ్య కురుమ, ఎల్బీనగర్ అధ్యక్షుడు కాల్నే మల్లేశం కురుమతో పాటు పలువురు నాయకులు పాల్గొని శ్రీశైలంకు శుభాకాంక్షలు తెలిపారు.




## ప్రభుత్వ పాఠశాలలో అన్నా మినిస్ట్రీస్ ఉచితంగా వ్రాత పుస్తకాలు పంపిణీ

**రావులపాలెం, జూలై 7, నీలగిరి వార్త**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో మంగళవారం ఉదయం అన్నా మినిస్ట్రీస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల కె ఎస్ టి ఏ నందు గల 49 మంది విద్యార్థులకు ఉచితంగా వ్రాత పుస్తకాలు చైర్మన్ పమ్మి సత్యనారాయణ అందజేశారు అంబేద్కర్ మహాశయుని ముఖచిత్రంతో గల నోటు పుస్తకాలు అందివ్వ టం చాలా సంతోషదాయక మని పాఠశాల ప్రధానోపాధ్యా యుడు కోలాటి సత్యనారా యణ పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పిల్లి ప్రభాకరరావు అడ్మినిస్ట్రేటర్ నేకూరి రాజేష్ కుమార్, హైకోర్టు న్యాయవాది ఐ.ఇ.కుమార్ మరియు పాఠ శాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు ఇలా ప్రభుత్వ పాఠశాలలో ఉచి తంగా రాత పుస్తకాలు పంపిణీ చేయడానికి పలువురు సంతో షం వ్యక్తపరిచి అభినం దించారు.



# గుట్కాతో.. ప్రాణాలకు రిస్క్..

**క్యాన్సర్ను ఆహ్వానించినట్లే..!**

**బానిసగా మారుతున్న యువత**

**నిషేధించినా.. అమ్మకాలు ఆగవు..**

నీలగిరి వార్త

గుట్కా తినడం ప్రాణాంతకమని తెలిసినా క్యాన్సర్ను పిలిచి మరీ.. ఆహ్వాని స్తున్నట్లే.. పరిస్థితులు మారాయి. నేటి యువత గుట్కాలకు బానిసలుగా మారు తున్నారు.. నేడు ఎక్కడ చూసినా యువ తనోటిలో గుట్కా, తంబాకు దర్శనమిస్తు న్నాయి. ప్రభుత్వం నిషేధం విధించిన ప్పటికీ యథేచ్ఛగా గుట్కా, తంబాకు అమ్మకాలు జోరుగా నడుస్తున్నాయి. గుట్కా, ఖైనీ, పాన్ మసాలా, జర్దా, తంబాకు ఇవన్నీ స్మోక్లెస్ టొబాకోగా పరిగణిస్తారు. పొగ రాదు.. కానీ ప్రమాదం మాత్రం సిగరేట్తో ఎక్కువగా ఉంటుంది.

**28 క్యాన్సర్ కారకాలు..**

గుట్కాలో 28 రకాల క్యాన్సర్ కారకాలు ఉన్నాయి. నిత్యం నమిలితే నాలుక, బుగ్గ చిగుళ్ళు గొంతుక్యాన్సర్ వస్తుంది. ప్రపంచంలో 80 నోటి క్యాన్సర్లు పొగాకు వల్లే వస్తాయి. నోరు తెరుచుకోలేని అబ్బు, బుగ్గ లోపలి చర్మం గట్టిపడి ఒక్క వేలు కూడా పెట్టలేరు. తినడం, మాట్లాడడం కష్టం. ఇది క్యాన్సర్కు మొదటి దశ సూచిక, పళ్లు పొడవడం. పళ్లు ఎర్రగా, నల్లగా మారిపోతాయి. చిగుళ్లు కుళ్లిపోయి నోటి దుర్వాసన వస్తుంది. పళ్లు ఊడిపోతాయి. లుకోప్లాకియా నోటిలో తెల్లని మచ్చలు వస్తాయి. ఇవి క్యాన్సర్గా మారే 20 శాతం ఉంటుంది. శరీరం మొత్తానికి జరిగే అనర్థాలు.

**గుండె జబ్బులు..**

నికోటిన్ వల్ల బిపి పెరుగుతుంది, గుండె వేగం పెరుగు తుంది. హార్ట్ ఎటాక్, పక్షవాతం రిస్క్ 2-3 రెట్లు ఎక్కువ. క్యాన్సర్లు..నోటి క్యాన్సర్ కాకుండా అన్నవాహిక, క్లోమం, కిడ్నీ, మూత్రాశ యక్యాన్సర్లు కూడా వస్తాయి.

**గర్భిణీలకు డేంజర్ ...**

బిడ్డ ఎదుగుదల లోపం, తక్కువ బరువుతో పుట్టడం, కడుపులోనే చనిపోవడం జరుగుతుంది.

**జీర్ణ వ్యవస్థ..**

అల్సర్, ఎసిడిటీ, ఆకలి మందగించడం, పోషకాహార లోపం, -డయాబెటిస్: టైప్-2 షుగర్ వచ్చే రిస్క్ 30-40శాతం పెరుగుతుంది.

ఎముకలు: ఎముకలు గుల్లబారి త్వరగా విరుగుతాయి.

**మానసిక, సామాజిక అనర్థాలు..**

నికోటిన్ హెరాయిన్, కొకైన్ కంటే బల మైన వ్యసనం. మానేద్దాం అనుకున్నా మానలేదు.

**ఆర్థిక నష్టం..**

రోజుకు 50 గుట్కా అంటే నెలకు 1500, ఏడాదికి 18,000.20 ఏళ్లలో 3.6 లక్షలు తగలేసినట్టే. ఆపై వైద్యానికి లక్షలు.

**కుటుంబ సమస్యలు..**

నోటి దుర్వాసన వల్ల భార్య, భర్త దూరం అవుతారు. పిల్లలు కూడా అలవాటు చేసుకునే ప్రమాదం.పని సామర్థం తగ్గుతుంది ఏకాగ్రత ఉండదు, త్వరగా అలసిపోతారు.

**గుట్కాలో ఉండే విష పదార్థాలు..**

నికోటిన్ వ్యసనం కలిగించేది.సుపారి క్యాన్సర్ కారకం, నోరు గట్టిపడేలా చేస్తుంది.సున్నం నోటి లోపలి పొరను కాల్చేస్తుంది.

**భారీ లోహాలు...**



సీసం, ఆర్సెనిక్, క్యాడ్మియం, ఇవి స్లో పాయిజన్.గుట్కా తంబాకు యువత మానుకోవాలి.యువత గుట్కా, తంబాకువంటి మత్తు పదార్థాలకు అలవాటు కాకుండా ఉండాలి. గుట్కా, తంబాకు సిగరెట్ వల్ల ఎన్నో అనర్థాలకు దారితీస్తుంది. ముఖ్యంగా గుట్కా తినేవారికి గొంతు క్యాన్సర్ నోటి క్యాన్సర్ వస్తుంది. నేడు యువత చాలావరకు గుట్కా తినడం వల్ల చిన్న వయసులోనే క్యాన్సర్ సోకుతోంది. దీంతో అనారోగ్యంతో చనిపోవడం జరుగుతుంది. ఇకనైనా యువత ఇలాంటి అలవాట్లను మానుకోవాలి.

**ఒక చేదు నిజం..**

భారత్లో ప్రతి ఏటా 10 లక్షల మంది పొగాకు వల్ల చనిపోతున్నారు. ప్రతి 6 సెకన్లకు ఒకరు పొగాకు వల్ల చనిపోతున్నారు. నోటి క్యాన్సర్ పేషెంట్లలో 80 శాతం మంది గుట్కా, ఖైనీ అలవాటు ఉన్నవారే. 40 ఏళ్లలోపు వచ్చే గుండె పోటుకు ప్రధాన కారణం పొగాకు నమలడం.

**మానేస్తే లాభాలు..**

20 నిమిషాల్లో బిపీ, గుండె వేగం నార్మల్ అవుతుంది. 24 గంటల్లో గుండెపోటు రిస్క్ తగ్గడం మొదలవుతుంది. 2 వారాల్లో "రుచి, వాసన తెలియడం. మొదలవుతుండి. నెలలో దగ్గు, ఆయాసం తగ్గుతాయి. ఏడాదిలోగుండె జబ్బు రిస్క్ సగానికి తగ్గుతుంది. ఐదేళ్లలో నోటి క్యాన్సర్ రిస్క్ సగానికి తగ్గుతుంది.

**మానేయడానికి ఏం చేయాలి..?**

ముందు మానేయాలని గట్టిగా అనుకోవాలి. మాన్పించే మందులు, నికోటిన్ చూయింగ్ గమ్ దొరుకుతాయి. ఇవి వైద్యుల సలహాతో వాడాలి. గుట్కా బదులు లవంగం, సోంపు, యాలకులు నమలండి. గుట్కా తినే స్నేహితులకు, షాపులకు దూరంగా ఉండండి.

# కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ మెమోరాండం.

నీలగిరి వార్త

సింగరేణి కార్మికుల సమస్యలపై ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మెమోరా ఒడాన్ని మంగళవారం వివిధగనుల్లో సమర్పించారు.ఆర్ జి -3 ఏరియా లో వివిధ గనులు ఓసిపి1, 2, ఏ ఎల్ పి, సి హెచ్ పి కి ముఖ్యఅతిథిగా గేట్ మీటింగ్లకు హాజరై మాట్లాడారుగ. ఈ సభను ఉద్దేశించి ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ వైవి రావు , సెంట్రల్ సెక్రెటరీ జూపాక రామచందర్ , వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి , బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సిరెడ్డి ,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ డిటి రావు , హాజరై వారు మాట్లాడుతూ... సింగరేణిలో రాజకీయ జోక్యం వల్ల కంపెనీకి రావలసిన 52 వేల కోట్ల రూపాయలూ గవర్నమెంట్ చెల్లించకపోవడంతో కంపెనీ అగోమయ పరిస్థితిలో అటు జీతాలు,ఇటు పనిముట్లు, స్పేర్ పార్ట్స్, తేప్పించకుండా కార్మికులను మరియు సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారింది గనుల మీద కనీస వసతులు కూడా కార్మికులకు కల్పించలేని స్థితిలో సింగరేణి యాజమాన్యం ఉంది గనుల మీద ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సేఫ్టీ మైండ్స్ జీఎం కమిటీలలో ఒప్పుకున్న మినిట్స్ లో వెంటనే అమలు పరచాలని కోరుతూ మెమోరండం ఇవ్వడం జరిగింది.

**ఈ డిమాండ్లు ఇలా ఉన్నాయి..**

టెక్నీషియన్లకు సంబంధించిన పనిముట్లను వెంటనే తెప్పించాలి షావెల్స్, డోజర్సు, గ్రేడర్స్ మరియు డంపర్స్ కు సంబంధించిన స్పేర్ పార్ట్స్ వెంటనే తెప్పించాలి గనులలో రక్షణకు సంబంధించిన పర్సనల్ ప్రొటెక్షన్ ఎక్యుమెంట్స్ వెంటనే తెప్పించాలి కార్మికులకు సంబంధించిన కనీస వసతులు వెంటనే కల్పించాలి సేఫ్టీ కమిటీ, మైన్స్ కమిటీ, జీఎం కమిటీలలో ఒప్పుకున్న మినిట్స్ ను వెంటనే




అమలుపరచాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్ జి 3 ఏరియా ఆఫీస్ బేరర్స్ మరియు ఓసిపి1,2, ఏ ఎల్ పి, సి హెచ్ పి అన్ని గనుల పిట్ కార్యదర్శిలు, ఈ గంగాధర్ , ఎం సురేష్ గారు, జి శ్రీనివాస్ , నాన్ ఆపరేషన్ ఫిట్ సెక్రెటరీలూ ఎన్. రమేష్ ఏ పోచయ్య ,మరియు అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు,జియం కమిటీ సభ్యులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ మరియు వర్క్ కమిటీ మెంబర్స్, క్యాంటీన్ మరియు టెంపుల్ కమిటీ మెంబర్స్, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్యకర్తకు కార్మికులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# ప్రకృతే ప్రాణం... పచ్చదనమే పరమావధి...!









**పకృతి ప్రేమికుడిగా ఆదర్శంగా నిలుస్తున్న భద్రాచలం ఆర్టీవో సంఘం. వెంకట పుల్లయ్య**

నీలగిరి వార్త

ప్రకృతిని కేవలం ఆస్వాదించడం కాదు, కాపాడటం ప్రతి మనిషి బాధ్యత అని ఆచరణలో చూపిస్తున్న వ్యక్తి భద్రాచలం ఆర్టీవో సంఘం. వెంకట పుల్లయ్య. పర్యా వరణ ీరం నిలుస్తున్నారు. చెట్లు, పక్షులు, జంతువులు, నదులు, అడవుల వంటి ప్రకృతి సంపదను భవి ష్యత్ తరాలకు సురక్షితంగా అందిం చాలనే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. అవగాహన కార్యక్రమాల్లో చురుకు మొక్కలు నాటడం, వాటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో చైతన్యం కల్పించడం, జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన అవనే సమయడం, పరిశుభ్రమైన పరిసరాలను నెలకొల్పడంలోనూ ఆయన విశేష కృషి చేస్తున్నారు.

**"ఒక చెట్టు = ఒక జీవితం"**

"ఒక చెట్టు నాటితే ఒక జీవితాన్ని కాపాడినట్లే" అనే సందేశాన్ని ఆచరణలో చూపిస్తున్న ఆయన, పచ్చదనం పెంపొందించడమే నిజమైన అభివృద్ధి అని నమ్ముతారు. భావితరాలకు స్వచ్ఛమైన గాలి, పరిశుభ్రమైన నీరు, పచ్చని ప్రకృతిని అందించాలనే లక్ష్యంతో ఆయన నిరంతరం శ్రమిస్తున్నారు. ఆర్టీవో సంఘం. వెంకట పుల్లయ్య సేవలను స్థానికులు ప్రశంసిస్తూ, ఆయన సమాజానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నారని కొనియాడుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు న్యాయం ఎప్పుడు?

**ఎన్నికల హామీలు ఏమయ్యాయి?**

**-- బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్.**

కమాన్ పూర్ ,నీలగిరి వార్త జూలై 7.

సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను ఎన్నో సంవత్సరాలుగా రాజకీయ పార్టీలైన బీఆర్ఎస్ (గత టీఆర్ఎస్) మరియు కాంగ్రెస్ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రధాన హామీలుగా ప్రస్తావించినప్పటికీ, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి అమలుపై తగిన చర్యలు తీసుకోలేదని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు.సింగరేణిలో శాశ్వత ఉద్యోగులతో సమానంగా కష్టపడుతున్న వేలాది మంది కాంట్రాక్ట్ కార్మికులు ఇప్పటికీ తక్కువ వేతనాలు, పరిమిత సంక్షేమ సౌకర్యాలతోనే పనిచేయడం బాధాకరమన్నారు. కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా సంస్థలలో అమలవుతున్న వేతనాల స్థాయిలో న్యాయమైన వేతనాలు అందించే దిశగా ప్రభుత్వం, యాజమాన్యం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే, సింగరేణి పరిధిలో విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులకు ఈఎస్ఐ (ESI) వైద్య సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని, వారి కుటుంబాలకు నాణ్యమైన వైద్య భద్రత అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు.ఎన్నికల సమయంలో కార్మికుల ఓట్ల కోసం హామీలు ఇవ్వడం, తర్వాత వాటిని విస్మరించడం సరికాదని పేర్కొంటూ, కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రధాన డిమాండ్లు:సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కోల్ ఇండియా ప్రమాణాలకు అనుగుణంగా న్యాయమైన వేతనాలు అమలు చేయాలి. సింగరేణిలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు పూర్తి స్థాయి ఈఎస్ఐ వైద్య సౌకర్యాలు కల్పించాలి. కాంట్రాక్ట్ కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం తక్షణ చర్యలు చేపట్టాలి. ఎన్నికల హామీల అమలుపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేయాలి. -- మొలుమూరి శ్రీనివాస్ బీజేపీ పెద్దపల్లి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు సెంటినరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్ మెరుగు శ్రీకాంత్ దొంతుల సురేష్ పాల్గొన్నారు.



# విశిష్ట సేవలందించిన ఇరిగేషన్ ఇంజనీర్ చొల్లేటి బుచ్చిరెడ్డికి ఘన సన్మానం

కరీంనగర్ జూలై 07నీలగిరి వార్త

కరీంనగర్లో నీటి పారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్గా విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందిన చొల్లేటి బుచ్చిరెడ్డి సన్మాన సభ వీ కన్వెన్షన్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ మాట్లాడుతూ, పదవీ విరమణ ఉద్యోగానికే తప్ప సేవా తపనకు, వ్యక్తిత్వానికి కాదని అన్నారు. జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఇరిగేషన్ ఇంజనీర్ రైతుల జీవితాల్లో వెలుగులు నింపే మహోన్నత శిల్పి అని కొనియాడారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నాయకులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని బుచ్చిరెడ్డిని ఘనంగా సన్మానించారు.




# బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నీలగిరి వార్త

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఎమ్మార్పిఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఎమ్మార్పిఎస్ నాయకులు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పిఎస్ జెండా ఆవిష్కరించి ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్,. ఉపసర్పంచ్. అన్నాలదాస్ తిరుపతి,సాగి మహిపాల్ రావు, సాగి అజయ్ రావు,దూలం శంకర్ గౌడ్,బైర్శెట్టి సంపత్,దూలం బాలగౌడ్,గడ్డం స్వామి,గడ్డం నర్సయ్య,గడ్డం అంజయ్య,దూలం ఆంజనేయులు, దూలం తిరుపతి గౌడ్,ఆడెపు సంపత్,లంక హరిబాబు,తడగొండ అజయ్,ఆడెపు మహేష్,గడ్డం కొండయ్య,గడ్డం జూని,పైండ్ల మల్లేశం పలువురు ఎమ్మార్పిఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా ఎస్ఐఆర్ ఓటరు జాబితాల పంపిణీ

**మల్కాజిగిరి నీలగిరి వార్తా**

భారత ఎన్నికల కమిషన్ చేపట్టిన ప్రత్యేక ముమ్మర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సిద్ధమైన ఓటరు జాబితాల పంపిణీ కార్యక్రమం నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, బూత్ స్థాయి ప్రతినిధులకు ఓటరు జాబితాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో తప్పనిసరిగా ఉండేలా ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని సూచించారు. జాబితాలను క్షుణ్ణంగా పరిశీలించి, కొత్త ఓటర్ల నమోదు, పేర్ల సవరణలు, చిరునామా మార్పులు వంటి అంశాలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని కోరారు. ఓటరు జాబితాల ఖచ్చితత్వం ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తుందని పేర్కొంటూ, ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి కార్యకర్త భాగస్వామి కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 184 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, గంగాదరి కృష్ణ ఈ గణేష్ . పగిడిపల్లి శ్రీనివాస్ . తుపాకుల జనార్ధన్ . హేమంత్ పటేల్ .గుట్ల శివ సాయి యాదవ్ కోటేశ్వర్ రాజ్ కుమార్ జంగిలి శివ కుమార్ . శ్రీధర్ గౌడ్ . ఎమ్మార్ శ్రీనివాస్ . బాలకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఐఆర్ దరఖాస్తులపై అవగాహన సదస్సు

**మల్కాజ్గిరి నీలగిరి వార్త**

మల్కాజిగిరి: నేరేడ్మెట్ అంబేద్కర్ భవన్‌లో 184 బలరాం నగర్ డివిజన్ టీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక ముమ్మర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎల్ఓ, బీఎల్ఏలు ప్రజలకు ఎస్ఐఆర్ దరఖాస్తులను ఎలా సక్రమంగా నింపాలి, ఏయే పత్రాలు జత చేయాలి, దరఖాస్తు సమర్పణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలను వివరించారు. ప్రతి అర్హుడైన ఓటరు తన వివరాలను సరిచూసుకొని అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో 184 డివిజన్ బిఆర్ఎస్ నాయకులు, గంగాదరి కృష్ణ ఈ గణేష్ . పగిడిపల్లి శ్రీనివాస్ . తుపాకుల జనార్ధన్ . గుట్ల శివ సాయి యాదవ్ కోటేశ్వర్ రాజ్ కుమార్ జంగిలి శివ కుమార్ . తదితరులు పాల్గొన్నారు.




# మాదిగ హక్కుల కోసం ఉద్యమ జ్యోతి వెలిగించిన నాయకుడు మందకృష్ణ మాదిగ

**మల్కాజిగిరి నీలగిరి వార్త**

మాదిగ హక్కులనే మానవ హక్కులుగా చాటి చెప్పి ఉద్యమాన్ని నిర్మించిన నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ఇన్‌చార్జి తిప్పారపు లక్ష్మణ్ మాదిగ పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి పరిధిలోని పలు డివిజన్లలో ఎమ్మార్పీఎస్ జెండాను ఎమ్మార్పీఎస్, విహెచ్‌పీఎస్, జర్నలిస్టులు, అనుబంధ సంఘాల నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ, 32 ఏళ్ల క్రితం ఎమ్మార్పీఎస్‌ను స్థాపించిన మందకృష్ణ మాదిగ అణగారిన వర్గాలు, మహిళలు, విద్యార్థులు, వికలాంగులు, పేద ప్రజల హక్కుల కోసం రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించారని అన్నారు. మాదిగలకే కాకుండా అన్ని వర్గాల పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ప్రజా నాయకుడిగా ఆయన నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర మాదిగ, ఎంజేపీ రాష్ట్ర నాయకుడు మనోహర్, విహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్, మాదిగ సంక్షేమ సంఘం నాయకులు నర్సింగరావు మాదిగ, యు. రామచందర్, పి. బలరాం, రామచెర్ల నర్సింగ్, పి. పోశాలు, ఆర్. గణేష్, ప్రేమ్, ఇస్తారి, శంకర్, కాశన్న, పరశురాం కుమార్, గిరి, పి. ప్రభాకర్‌తో పాటు వికలాంగులు, మహిళలు, వృద్ధులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.

**తాండూరు, జూన్ 7 :**

విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థుల చేత ఎటువంటి పనులు చేయించకూడదని, వడ్డన బాధ్యతను ఏజెన్సీ సిబ్బందే నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే స్థానిక తహసీల్దారు వారానికి ఒకసారి పాఠశాలను సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తో పాటు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, స్థానిక తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ పాండే తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

## ఉత్సాహంగా ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం.

**మాదాపూర్ నీలగిరి వార్త :**

మాదాపూర్ పరిధిలోని సిద్దిక్‌నగర్‌లో అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎంఆర్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం, మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ముందుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎంఆర్పీఎస్ జెండాను ఆవిష్కరించి, మందకృష్ణ మాదిగ పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. 1994లో ప్రారంభమైన దండోరా ఉద్యమం నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల కోసం నిరంతరం పోరాడి విజయం సాధించడంతో పాటు, ఇటీవల పద్మశ్రీ పురస్కారం అందుకున్న మందకృష్ణకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ నాయకులు కుమ్మరి సత్యనారాయణ, జిల్లా నాయకులు ఐతా రమేష్, శేరిలింగంపల్లి మండల అధ్యక్షుడు గణేష్, మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, సిద్దిక్‌నగర్ ప్రెసిడెంట్ నందు, బసవరాజ్, రాము, నరేష్, కోడిచర్ల ప్రేమ్ కుమార్, సరోజా మాదిగ, యాదమ్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

## - జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు.

**తాండూరు, జూన్ 7 :**


విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అధికారులను ఆదేశించారు. మంగళవారం పెద్దేముల్ మండలం మంబాపూర్ లోని మహాత్మ జ్యోతిరావు పూలే పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, వంటగదిని క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ విద్యార్థుల చేత ఎటువంటి పనులు చేయించకూడదని, వడ్డన బాధ్యతను ఏజెన్సీ సిబ్బందే నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అలాగే స్థానిక తహసీల్దారు వారానికి ఒకసారి పాఠశాలను సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కలెక్టర్ తో పాటు జిల్లా బీసీ సంక్షేమ అధికారి మాధవరెడ్డి, స్థానిక తహసీల్దార్ వెంకటేష్ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్ పాండే తదితరులు పాల్గొన్నారు.



# గౌలిదొడ్డి లో సర్ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

నల్లగండ్ల డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డిలో గచ్చిబౌలి మాజీ వార్డు సభ్యులు రాగం జంగయ్య యాదవ్ ,నల్లగండ్ల డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాగం హరి శంకర్ యాదవ్ లు వారితో పాటు బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు దర్గుపల్లి పరమేష్ బి ఎల్ వో ల తో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) కార్యక్రమంలో భాగంగా ఓటరు జాబితాను పరిశీలించి దరఖాస్తు ఫారాలను సేకరించారు. అనంతరం బి ఎల్ వో, బి ఎల్ ఏ ల తో కలిసి నేరుగా ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఫారాలను అందజేసి, కొత్త ఓటరు నమోదు, పేరు, చిరునామా, ఇతర వివరాల సవరణలకు సంబంధించిన ఫారాలను ఎలా పూరించాలో ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హుడైన పౌరుడు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియలో భాగంగా తమ వివరాలను ఓటరు జాబితాలో తప్పనిసరిగా పరిశీలించి, అవసరమైన మార్పులు, చేర్పులు చేసుకోవాలని రాగం హరి శంకర్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో చందన్,నరేష్,లోకేష్,బాలకృష్ణ,చరణ్ తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు..

## ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యం: మస్కూరి రాజేష్ మాదిగ..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఖాజాగూడాలో మస్కూరి రాజేష్ మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు జెండాను ఆవిష్కరించి, ఉద్యమ ప్రస్థానాన్ని స్మరించుకున్నారు. సామాజిక న్యాయం, సమాన హక్కులు, ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ మూడు దశాబ్దాలుగా నిరంతరం పోరాటం చేస్తోందని రాజేష్ మాదిగ తెలిపారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల పరిరక్షణకు ప్రతి కార్యకర్త ఉద్యమ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. అనంతరం నాయకులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుని, ఉద్యమ బలోపేతానికి ఐక్యంగా కృషి చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గణేష్, కన్వీనర్లు ప్రేమ్, నరేష్, రాజు, శ్రీనివాస్, పింటూ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం నూతన కమిటీ నియామకం

## మండల అధ్యక్షుడిగా వానరసి స్వామి.. ఉపాధ్యక్షులుగా సదుల స్వామి, కప్పేరా అనిల్ కుమార్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

బేడ బుడగ జంగం షాద్‌నగర్ తాలూకా అధ్యక్షుడు తూర్పాటి వెంకటేష్ ఆధ్వర్యంలో ఫరూక్‌నగర్ మండల బేడ బుడగ జంగం సంఘం సమావేశం నిర్వహించి నూతన మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులకు ఘనంగా సత్కరించారు. నూతన కమిటీలో మండల అధ్యక్షుడిగా వానరసి స్వామి, ఉపాధ్యక్షులుగా సదుల స్వామి, కప్పేరా అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా సదుల ఆనంద్, కోశాధికారిగా సదుల నందులను నియమించారు. ఈ సందర్భంగా తూర్పాటి వెంకటేష్ మాట్లాడుతూ బేడ బుడగ జంగం సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం ప్రతి సభ్యుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సంఘం బలోపేతానికి నూతన కమిటీ సమిష్టిగా పనిచేసి సభ్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశానికి సంఘం ముఖ్య నాయకులు వానరసి యాదయ్య, కళ్లెం ఉషయ్య, సదుల అంజయ్య, సదుల బాలకృష్ణ, సదుల పెంటయ్య, తూర్పాటి జంగయ్య, సదుల సత్యనారాయణ, సదుల యాదయ్య, కాలేం లింగం, తూర్పాటి దశరథ్, ఎన్. పెట్టయ్య, తూర్పాటి మల్లేష్, ఎస్. శ్రీశైలం, డి. లోకేష్, టి. పరశురాం, ఎస్. బిక్షపతి, టి. శ్రీశైలం, ఏం. మల్లేష్, వి. యాదయ్య, కే. జంగయ్య, కప్పేరా అంజయ్య, ఏం. యాదయ్య, బి. యాదయ్య, ఏం. నరసింహులు, ఏం. రాములు, కే. అంజి, ఎస్. సదానందం తదితరులు పాల్గొన్నారు.



# బిల్లులు లేకుండా ఇసుక రవాణా లారీ సీజ్ చేసిన ఆర్టీఓ

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**


కొవ్వూరు పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను రవాణా చేస్తున్న లారీపై అధికారులు కొరడా ఝుళిపించారు. కొవ్వూరు ఆర్టీఓ శివ ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఆకస్మిక తనిఖీల్లో వాడపల్లి ఇసుక రీచ్ నుంచి తాడేపల్లిగూడెం వైపు వెళ్తున్న ఏపీ 39 టిఎస్ 2689 నెంబర్ గల లారీని అధికారులు తనిఖీ చెయ్యగా. ఈ తనిఖీల్లో సదరు లారీలో అనుమతించిన దానికంటే అదనపు బరువు ఓవర్ లోడ్ ఉన్నట్లు గుర్తించారు.
, రవాణా చేస్తున్న ఇసుకకు సంబంధించి మైనింగ్ శాఖకు చెల్లించాల్సిన ఫీజు రశీదులు లేదా ఎటువంటి సరైన బిల్లులు లేవని తేలడంతో అధికారులు . ఓవర్ లోడ్‌కు రూ. 36 వేలు, సరైన మైనింగ్ పత్రాలు లేనందుకు రూ. 25 వేలు, మొత్తం కలిపి రూ. 61 వేల జరిమానాను విధించారు. అనంతరం నిబంధనలు అతిక్రమించిన లారీని స్వాధీనం చేసుకుని, తదుపరి చట్టపరమైన చర్యల కోసం కొవ్వూరు రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.



# ప్రేమ పేరుతో మైనర్ బాలికపై లైంగిక దాడి నిందితుడిని అరెస్ట్

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు ప్రేమ పేరుతో మైనర్ బాలికను నమ్మించి, లైంగిక దాడికి పాల్పడిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. రావులపాలెం మండలం ఉబలంక గ్రామానికి చెందిన బసవాని లక్ష్మణ్ (22), కొవ్వూరు మండలం బంగారమ్మ పేట గ్రామానికి చెందిన 17 ఏళ్ల మైనర్ బాలికను ప్రేమ పేరుతో లోబర్చుకున్నాడు. నిందితుడు ఆమెను మాయమాటలతో విజయవాడకు తీసుకెళ్లి, అక్కడ లైంగికంగా వేధించి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక ఇంట్లో లేకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేయగా, నిందితుడు బాధితురాలిని తిరిగి ఇంటి వద్ద వదిలేసి వెళ్ళిపోయాడు.ఇంటికి చేరుకున్న బాలిక జరిగిన విషయాన్ని కుటుంబ సభ్యులకు తెలిపి, అతన్నే పెళ్లి చేసుకుంటానని కోరింది. అయితే, నిందితుడు వరుసకు అన్నయ్య అవుతాడని బంధువులు మందలించడంతో మనస్థాపం చెందిన ఆ బాలిక ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించింది. వెంటనే ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మరణించింది. ఈ ఘటనపై కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు, మెడికల్ రిపోర్టు ఆధారంగా నిందితుడు బసవాని లక్ష్మణ్‌పై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశామని డీఎస్పీ తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, బాధితులకు న్యాయం చేసేందుకు పోలీసు శాఖ కట్టుబడి ఉందని, ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



# వేములూరులో బీజేపీ రూరల్ మండల పదాధికారుల సమావేశం

**కొవ్వురు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం వేములూరులో మంగళవారం బీజేపీ రూరల్ మండల పదాధికారుల సమావేశం జరిగింది. పార్టీ నాయకులు బాదరాల ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి శెట్టిబలిజ శివ నాగరాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. బూత్ స్థాయి నుండి పార్టీని పటిష్టం చేయడం ద్వారానే ఎన్నికల్లో మెరుగైన ఫలితాలు సాధించగలమని ఆయన స్పష్టం చేశారు.
ఈ సమావేశంలో రూరల్ మండల ఇంచార్జి బోడపాటి ముత్యాలరావు, మండల అధ్యక్షురాలు దేగల సునీత, జిల్లా కార్యదర్శి పెరుగు పోతురాజు, ద్వారక తిరుమల దేవస్థానం ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముప్పరాజు శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే గన్నపనేని భాస్కర్ రావు, బెల్లంకొండ వీరమణికంఠ, గానుబోయిన వెంకటేశ్వరరావు, నక్కా గంగారావు, బాసివిరెడ్డి నాగేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు హాజరై, పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తమవంతు కృషి చేస్తామని పునరుద్ఘాటించారు.



# నవపేట్ మండల సర్పంచ్ ల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా కొండల్ యాదవ్ ఎన్నిక











**మండలంలో 20 మంది సర్పంచ్‌ల తో నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక.**

**సర్పంచ్ ల సంఘం నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేసిన. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

**నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచ్‌ల సమావేశంలో మండల సర్పంచ్‌ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ను మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకోగా, ఉపాధ్యక్షులుగా గాజులగూడెం నర్సింహా రెడ్డి, దాన నర్సిములు ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శులుగా దోసడ మల్లేశం, గుడిసె అనసూయ అనంతరాములు, ఏక్మామిడి శ్రీనివాస్ రెడ్డిలను ఎంపిక చేశారు. కార్యదర్శులుగా వెల్వర్తి దీపిక దశరథ్, వెంకటమ్మ యేసయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా బండారి అనిత ఆంజనేయులు, దుర్గయ్య, ఎలివేల భాగ్యలక్ష్మి, మహేందర్ రెడ్డి, ప్రభాకర్, లావణ్య, జీ. శ్రీనివాస్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యుల తరపున మండల సర్పంచుల అధ్యక్షులు. కొండలు యాదవ్ మాట్లాడుతూ. నాపై నమ్మకంతో పలు పార్టీల నుంచి సర్పంచులు నాతో కలిసి పని చేయడానికి వచ్చిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేస్తామని, సర్పంచ్‌ల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు పలువురు సర్పంచ్‌లు, అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యావపూర్ సర్పంచ్ శివనీల, ముబారక్ పూర్ సర్పంచ్ జయయ్య, అనసూజ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సామ వెంకట్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షులు పోలీస్ మధుసూదన్ రెడ్డి, ఉపాధ్యక్షులు సామ సంజీవరెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఉపేందర్ రెడ్డి, గణపురం ప్రసాద్, మాజీ వైస్ ఎంపీపీ కోకుంట్ల బంధయ్య గౌడ్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్. కర్ణం రఘు, ఆర్కతల మాజీ సర్పంచ్ వడ్డే రాములు., రాథోడ్ అనిల్ నాయక్ సంగమేశ్వర్, పులుమామిడి గ్రామ అధ్యక్షులు ప్రభాకర్. చించల్పేట్ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ఉపసర్పంచ్ లు. నాగిరెడ్డి, లక్ష్మీ ప్రవీణ్, మల్లేశం, రాజశేఖర్ రెడ్డి, బాలరాజ్, మహేందర్, రామచంద్రయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మందకృష్ణ మాదిగ జన్మదినని ఘనంగా జరుపుకున్న నవాబుపేట్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ

నవపేట్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల కమిటీ తో కలిసి జండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 1994లో స్టార్ట్ చేశామని గజ్వేల్ కేంద్రంగా ఎస్సీ వర్గీకరణ ఆద్యం పోసిందని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాసరి సుధాకర్ మాదిగ అన్నారు ఇవాళ ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ పోరాడిన ఘనత మందకృష్ణ మాదిగదని తెలిపారు దళితుల్ విభజన అవసరమా లేదా అనే చర్చ మొదలైందని అమరవీరుల త్యాగంతో ఏర్పాటైన తెలంగాణ అని ఆయన అన్నారు ఏ రాష్ట్రంలో లేని త్యాగాలు తెలంగాణ రాష్ట్రంలో జరిగాయని ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరువలేమన్నారు మందకృష్ణ మాదిగ దేశంలో చేర్చుకున్న తీర్పుపై కొన్ని ప్రధాన తెలుగు పత్రికల ముందు రాకపోవడం బాధాకరమని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రామచంద్రయ్య మాదిగ లక్ష్మణ్ సీనియర్ నాయకులు ఆనందం చంద్రయ్య నర్సింలు యాదగిరి రమేష్ శ్రీనివాస్ అనంతయ్య నరసింహులు తదితరులు పాల్గొన్నారు.






# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 62వ జన్మదిన వేడుకలను వికారాబాద్ జిల్లాలో ఘనంగా జరుపుకున్న

**వికారాబాద్ ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి చిట్టిగడ్డ కృష్ణయ్య మాదిగ**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

వికారాబాద్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వేవస్థాపక అధ్యక్షులు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు 32వ ఆవిర్భావ దినోత్సవం మండల ఇన్చార్జి చిట్టిగిద్ద కిష్టయ్య మాదిగ ఆధ్వర్యంలో అలాగే పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి 62వ జన్మదిన వేడుకలు చాలా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఎమ్మార్పీఎస్ వికారాబాద్ మండల ఇన్చార్జ్ చిట్టి గిద్ద కృష్ణయ్య మాట్లాడుతూ. పేద ప్రజలకు తెల్ల రేషన్ కార్డు ల కోట పెంచింది ఎమ్మార్పీఎస్ ఆకలికేకల పోరాట ఫలితమే ఇంకొంత రమ్మన్నారు విజయాలు దక్కినప్పుడు పొంగిపోలేదు అవమానాలు అపజయాలు జరిగినప్పుడు కుంగిపోలేదు 30ఏల పోరాటంలో మూడు విజయాలు అంబేద్కర్ చెప్పిన సుత్తి ప్రకారం మా పోరాటం సాగింది ఎస్సీ వర్గీకరణ 59 కులాల అంశం అనేక పోరాటాల ఫలితమే ఈరోజు ఎస్సీ వర్గీకరణ జరిగింది ఇక ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని ఏ వర్గం చూస్తున్నారు ఇప్పటికైనా మాల సోదరులు మానవత్వంతో ఆలోచించి మూడుసార్లు అసెంబ్లీ వర్గీకరణ మీద చర్చ జరిగితే వర్గీకరణ జరగాలని ఏకగ్రీవ తీర్మానం జరిగింది రాజకీయ పార్టీలు కమిషన్లు ప్రభుత్వాలు అందరు కూడా ఎస్సీ వర్గీకరణ కోరన్నారు వెనుకబడిన దళిత కులాలకు న్యాయం జరగాలని కోరుకున్నాయి దేశ రాజ్యాంగ ధర్మశాస్త్రం తీర్పు అమలుతో మాదిగలకు న్యాయం జరిగిందని మందకృష్ణ వాక్యాలను అందరూ పాటించాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జ్ చిట్టి గిద్ద కృష్ణయ్య కొనియాడారు. ఈ కార్యక్రమంలో మోమిన్ పేట్ మండలఇంచార్జి ఆనంద్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా మహిళా అధ్యక్షురాలు పుష్పరాణి మాదిగ ఎమ్మార్పీఎస్ మండల మహిళా ఇంచార్జి సునీత రాములు సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ సత్యం సెట్ సీనియర్ నాయకులు పెండ్యాల అనంత్తయ్య వి హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్ల రాజు వీహెచ్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఊరడి శ్యామ్ ఎమ్మార్పీఎస్. నాయకులు పోచయ్య మధు శ్రీనివాస్ ఈ కార్యక్రమం లో తదితరులు పాల్గొన్నారు



## విశ్వనాథ కాలనీలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో

## వైభవంగా 20వ వార్షికోత్సవ వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ నగరంలోని శంభునిపేట, విశ్వనాథ కాలనీలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం 20వ వార్షికోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్వామివారికి మహాభిషేకం నిర్వహించి, ప్రత్యేక పూజలు, అలంకరణలు చేసి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ చేపట్టారు. ఆలయ చైర్మన్ కర్నె రవీందర్, ప్రధాన అర్చకులు జాగర్లపూడి కోటయ్య శర్మ, ఆలయ పూజారి ప్రవీణ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కర్నె రవీందర్ మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం నిరంతరం అభివృద్ధి చెందుతూ వరంగల్ నగరంలో ఆదర్శ దేవాలయంగా నిలిచిందన్నారు. నగర నలుమూలల నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు తమకు తోచిన విధంగా ఆలయ అభివృద్ధికి విరాళాలు అందిస్తూ సహకరిస్తున్నారని తెలిపారు. ప్రతిష్ఠాపన జరిగిన నాటి నుండి ప్రతి పర్వదినాన్ని వైభవంగా నిర్వహిస్తున్నామని, ముఖ్యంగా శ్రీరామనవమి, హనుమాన్ జయంతి వంటి ఉత్సవాలను వేలాది మంది భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధికి గత రెండు దశాబ్దాలుగా సహకరిస్తున్న దాతలు, కార్యకర్తలు, భక్తులకు ఈ సందర్భంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఆలయ అభివృద్ధికి అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండారి విద్యాసాగర్, చల్ల మల్ల సత్యనారాయణ, కర్నె వాసుదేవ్, గొడిశాల సురేందర్, చిలుకల జగదీశ్వర్, గై సదానందం, గన్నోజు రుక్మాచారి, భాస్కరాచారి, కత్తి ఎల్లయ్య గౌడ్, సర్గ సంజీవ్, బిల్లా ప్రభాకర్, లింగమూర్తి, మల్యాద్రి, షేర్ల అనిల్ వాసం రాజ్ కుమార్ ,చందర్, నరసింహ చారి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై స్వామివారి ఆశీర్వాదాలు పొందారు.



## విధుల్లో రాణించాలంటే వృత్తి నైపుణ్యం అవసరం.

### వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

పోలీసులు తమ విధుల్లో అత్యుత్తమంగా రాణించాలంటే వృత్తి నైపుణ్యం సొంతం చేసుకోవడం ఎంతో కీలకమని వరంగల్ పోలీస్ కమిషనర్ అన్నారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో మూడు రోజుల పాటు జరిగే భద్రాద్రి జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ పోటీలను మంగళవారం పోలీస్ కమిషనర్ మామునూర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ లో ప్రారంభించారు. భద్రాద్రి జోనల్ పరిధిలోని వరంగల్ పోలీస్ కమిషనరేట్, ఖమ్మం పోలీస్ కమీషనరేట్, మహబూబాబాద్ భద్రాద్రి కొత్తగూడెం పోలీస్ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బంది డ్యూటీ మీట్ లో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, ఫోరెన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్ లిఫ్టింగ్, ప్యాకింగ్, హ్యాండ్లింగ్, బాంబ్ డిస్పోజల్, డాగ్ స్క్వాడ్, ఫోటోగ్రఫీ వీడియో గ్రఫీ వంటి విభాగాల్లో సిబ్బంది తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారు.

ప్రతి విభాగంలో ప్రతిభ కనబర్చిన వారిని, త్వరలో జరిగే రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కోసం ఎంపిక చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఈ డ్యూటీ మీట్‌లు అధికారులకు తమ నైపుణ్యాలను మెరుగుపర్చే అవకాశం కల్పిస్తాయి. నేరాలను త్వరితగతిన ఛేదించేందుకు, సాక్ష్యాలను శాస్త్రీయంగా విశ్లేషించేందుకు, ప్రజలకు న్యాయం అందించేందుకు ఈ వృత్తి శిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీ లు బాలస్వామి, శ్రీనివాస్ తో పాటు జోనల్‌కు చెందిన ఏసీపీలు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్. ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన సర్పంచుల అధ్యక్షుడు కొండల్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన

### చించల్పేట్ గ్రామ సర్పంచ్. గుడిసె అనసూయ అనంత రాములు

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవబుపేట్ మండలం

నవాబుపేట్ మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ అనసూయ అనంతరం ను తెలిపారు ఆయన మాట్లాడుతూ కొండల్ యాదవ్ మంచి మనసున్న వ్యక్తి అలాంటి వ్యక్తికి సర్పంచ్ ల అధ్యక్షుడుగా ఎన్నుకోవడం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేసిన కొండల్ యాదవ్ చిన్న వయసులోనే గ్రామ సర్పంచిగా గెలుపు పొందడం మండలంలోని భారీ మెజార్టీ గెలుపొందిన కొండల్ యాదవ్ కు మండల సర్పంచ్ ల అధ్యక్షులుగా పదవి రావడం చాలా గర్వకారణం ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ఉప సర్పంచ్ బాలరాజు, అశోక్ ముదిరాజ్, రామ్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# తూర్పులో ముంపు ప్రాంతాలు లేకుండా కార్యాచరణ





### 35వ డివిజన్ ముంపు ప్రాంతాలను పరిశీలించిన.

### మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

వరంగల్ జిల్లా మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు గారు 35వ డివిజన్ లో ముంపుకు గురయ్యే ప్రాంతంలో పర్యటించారు. మైసయ్య నగర్, ఏసి రెడ్డి నగర్, శివనగర్ లలో స్లామ్ వాటర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు.?ముఖ్యంగా ఖిల వరంగల్ అగర్తాల చెరువు నుంచి వచ్చే వర్షపు నీరు మైసయ్య నగర్, శివనగర్ వైపు రాకుండా ఉండే విధంగా బ్యాలెన్స్ రిటైనింగ్ వాల్ త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు ఆదేశించారు.?అలాగే, చింతల్ నుండి వచ్చే వర్షపు నీరు, కిల వరంగల్ నుంచి వచ్చే అగర్తాల చెరువు నీరు శివనగర్ స్మశాన వాటిక దగ్గర ఉన్న జంక్షన్ కల్వర్టు పని పూర్తి చేసి, నూతనంగా నిర్మించిన స్లామ్ వాటర్ డ్రైనేజీలోకి నీరు పోయే విధంగా కలపాలని అన్నారు. దానివలన శివనగర్ ముంపుకు గురికాకుండా ఉంటుందని అన్నారు.?శివనగర్ వాటర్ ట్యాంక్ నుంచి శివనగర్ స్మశాన వాటికల సీసీ రోడ్డు, శివనగర్ అంబేద్కర్ భవన్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని అన్నారు. ఏసి రెడ్డి నగర్ జీ వార్డ్ లో 11ఖఎ వైర్లు ఇంటి మీద ఉన్న వైర్లను తొలగించాలని కరెంట్ డి ఈ కి చెప్పడం జరిగింది. బుడగ జంగాల కాలనీలో కరెంట్ వైర్లు తీసి కొత్త స్తంభాలు వేయాలని డి ఈ కి ఆదేశించారు.

?వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత స్లమ్ ఏరియాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మిస్తున్నామని అన్నారు. 10 రోజుల్లో తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అండర్ డ్రైనేజీ పనులు ప్రారంభిస్తామని అన్నారు. వరంగల్ నగరంలో ముంపుకు గురికాకుండా ప్రత్యేక ప్రణాళికతో అండర్ డ్రైనేజీ పనులు నిర్మించి, ప్రజలను ముంపు నుండి కాపాడుతామని అన్నారు.?ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల.నవీన్ రాజ్, వరంగల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మీసాల.ప్రకాష్, మాజీ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్ కుమార్, టి పి సి సి కార్యదర్శి కొత్తపెల్లి. శ్రీనివాస్,భోగి సువర్ణ సురేష్, బైరబోయిన .దామోదర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు రేనకుంట్ల శివ, నాయకులుశ్రీరామ్ రాజేష్,రాగి.బ్రహ్మాచారి ,ఎండీ . అఫ్జల్, కొత్తూరు రాజు, పొలాబోయిన.చిన్నా,కట్లోజు,సోమన్న, బైరి రేనుక, జొన్నాడ. హష్మిత,మాధవి, పూరెల్లి సతీష్, జోరికె కిరణ్, పరికిరాల.మహేష్, మదాసి, శ్రీకాంత్, తల్లూరి, యశ్వంత్.పాండవుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ పారిశుద్ధ్య నిర్వహణకు అంతర్జాతీయ ప్రశంసలు.





### నగర మలశుద్ధీకరణ విధానాలను పరిశీలించిన ఎడిబిఏ జపాన్ కన్సల్టెంట్.

### జిల్లా కలెక్టర్, జిడబ్ల్యుఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయ్, బల్దియా కమిషనర్ వెంకన్నతో సమావేశం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ నగరంలో అమలు చేస్తున్న మలశుద్ధీకరణ, మలవిసర్జన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ విధానాలను ఆసియా అభివృద్ధి బ్యాంకు సంస్థ (ఏడీబీఐ) జపాన్ కన్సల్టెంట్ డాక్టర్ కజుషి హషిమోటో మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రశంసించారు. ముందుగా ప్రతినిధుల బృందం అమ్మవారిపేటలో ఏర్పాటు చేసిన రోజుకు 15 కిలోలీటర్లు, 150 కిలోలీటర్ల సామర్థ్యం గల మలశుద్ధీకరణ కేంద్రాలను సందర్శించి, అక్కడ అమలవుతున్న శుద్ధీకరణ ప్రక్రియ, నిర్వహణ విధానాలను పరిశీలించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్ లో మలవిసర్జన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థపై ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్, జిడబ్ల్యుఎంసి ప్రత్యేక అధికారి చాహత్ బాజ్ పాయ్, బల్దియా కమిషనర్ టి. వెంకన్నతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, నగరంలో మలవిసర్జన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. సుస్థిర పారిశుద్ధ్య విధానాలను ప్రోత్సహించే క్రమంలో జీడబ్ల్యూఎంసీ, ఆస్కీ సంస్థల సహకారంతో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. దేశంలోనే తొలిసారిగా అమ్మవారిపేటలో రోజుకు 15 కిలోలీటర్ల సామర్థ్యంతో మలశుద్ధీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, పైరోలసిస్ విధానం ద్వారా మలాన్ని సేంద్రీయ ఎరువుగా మార్చి వ్యవసాయ భూముల్లో వినియోగిస్తున్నామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని రహదారి మధ్య విభజన ప్రాంతాల్లోని మొక్కలకు వినియోగిస్తున్నామని వివరించారు. నగర అవసరాలకు అనుగుణంగా ఇటీవల రోజుకు 150 కిలోలీటర్ల సామర్థ్యం గల ఆధునిక మలశుద్ధీకరణ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రేటర్ వరంగల్‌లో అమలవుతున్న పారిశుద్ధ్య నిర్వహణ విధానాలు, మలశుద్ధీకరణ సాంకేతికత, వనరుల పునర్వినియోగ విధానం ఆదర్శప్రాయంగా ఉన్నాయని డాక్టర్ కజుషి హషిమోటో ప్రశంసించారు. ఈ తరహా సుస్థిర పారిశుద్ధ్య నమూనాలు ఇతర పట్టణాలకు కూడా మార్గదర్శకంగా నిలుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సీఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, ఈఈలు మహేందర్, స్పందన, ఆస్కీ ప్రతినిధులు డా. స్నేహలత, రాజ్‌మోహన్ రెడ్డి, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# నగర సమగ్రాభివృద్ధికి సమన్వయంతో పనిచేయండి.

### పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

### బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

గ్రేటర్ వరంగల్ నగర సమగ్ర అభివృద్ధికి అన్ని విభాగాల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి. వెంకన్న ఆదేశించారు. మంగళవారం వివిధ విభాగాల ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కమిషనర్ పాల్గొని నగరాభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల నిర్వహణ, ప్రజా సేవల మెరుగుదలపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల గోడలపై అనధికారికంగా అతికించిన పోస్టర్లు, ప్రకటనలను వెంటనే తొలగించాలని, అలాగే అనుమతి లేకుండా ఏర్పాటు చేసిన ప్రకటన ఫలకాలను ప్రత్యేక చర్యల ద్వారా తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. చిన్నచిన్న సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా నగర సౌందర్యాన్ని గణనీయంగా మెరుగుపరచవచ్చని పేర్కొన్నారు. దెబ్బతిన్న సైకిల్ ట్రాక్‌లను తక్షణమే మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఉప కమిషనర్లు తమ పరిధిలో పరిపాలనా బాధ్యతలతో పాటు పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, విద్యుత్ నిర్వహణ తదితర సేవలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి శుక్రవారం తమ పరిధిలోని ఉద్యానవనాలను సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను గుర్తించి ఉద్యానవన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రేటర్ నగరాల తరహాలో సమర్థవంతమైన పరిపాలన అందించేందుకు ప్రతి విభాగం బాధ్యతాయుతంగా పనిచేయాలని కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోనా, సూపరింటెండింగ్ ఇంజినీర్ రాజ్‌కుమార్, సీఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, ఇన్‌చార్జి పట్టణ ప్రణాళిక అధికారి రవీందర్ రాడేకర్, జిల్లా అటవీ అధికారి శంకర్ లింగం, అకౌంట్స్ అధికారి శివలింగం, ఉప కమిషనర్ ప్రసన్నరాణి, మున్సిపల్ ఆరోగ్య అధికారి డా. రాజేష్, ఉద్యానవన అధికారి లక్ష్మారెడ్డి, కార్యనిర్వాహక ఇంజినీర్లు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# పారిశుద్ధ్య నిర్వహణలో నాణ్యతతో పాటు వేగం పెంచాలి.

## వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, జంతు సంరక్షణ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన.

బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణ, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ, జంతు జనాభా నియంత్రణ కార్యక్రమాల పురోగతిని బల్దియా కమిషనర్ టి. వెంకన్న మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా బాలసముద్రంలోని బయో కంపోస్ట్, వర్మీ కంపోస్ట్, కోకోపీట్, జీవ వ్యర్థాల నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి కేంద్రం, పొడి వ్యర్థాల వేరు చేసే కేంద్రాలను సందర్శించిన కమిషనర్, అక్కడ అమలవుతున్న ప్రక్రియలను పరిశీలించి నిర్వహణపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహిస్తూ పరిశుభ్రత ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సూచించారు. అనంతరం హసన్‌పర్తిలోని జంతు జనాభా నియంత్రణ (ఏబీసీ) కేంద్రాన్ని సందర్శించి వీధి కుక్కలకు నిర్వహిస్తున్న శస్త్రచికిత్సలు, చికిత్సా విధానాలు, సంరక్షణ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కేంద్రానికి అనుబంధంగా నిర్మిస్తున్న నూతన కేంద్రాన్ని యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి, వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తదుపరి మడికొండలోని డంపింగ్ యార్డును సందర్శించిన కమిషనర్, బయోమైనింగ్ పనుల పురోగతిని సమీక్షించారు. ఇప్పటివరకు ఎంత మేర బయో మైనింగ్ ద్వారా పాత వ్యర్థాల తొలగింపు పూర్తయిందో అధికారులను అడిగి తెలుసుకుని, నిర్దేశిత లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

అదేవిధంగా పదార్థాల పునర్వినియోగ కేంద్రం (ఎం ఆర్ ఎఫ్), సంపీడిత బయోగ్యాస్ ప్లాంటు(సిబిజి) ఏర్పాటుకు స్థలం గుర్తించిన నేపథ్యంలో, వెంటనే పనుల ప్రణాళిక రూపొందించి నిర్ణీత గడువులోగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నాణ్యత, వేగం, శాస్త్రీయ విధానాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందేలా అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని కమిషనర్ టి. వెంకన్న అధికారులకు సూచించారు. ఈ పరిశీలనలో సీఎం హెచ్ ఓ డా. రాజారెడ్డి, కార్యనిర్వాహక ఇంజనీర్ మహేందర్, జీడబ్ల్యూఎంసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.





# వేగవంతంగా సర్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని సూచించిన కూటమి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు పట్టణంలోని 3వ వార్డు సచివాలయంలో సర్ మ్యాపింగ్ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితా, దరఖాస్తుల పరిశీలన మరియు మరణించిన వారి దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియను కూటమి నాయకులు పర్యవేక్షించారు. ఈనెల 14వ తేదీతో సర్ మ్యాపింగ్ గడువు ముగియనున్న నేపథ్యంలో, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి వారు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బోడపాటి ముత్యాలరావు, జనసేన పార్టీ నాయకులు పోలిశెట్టి, తెలుగుదేశం పార్టీ 4వ వార్డు ఇంచార్జ్ బొంతా కిషోర్, బిజెపి నాయకులు బెనర్జీతో పాటు పలువురు కూటమి నాయకులు మరియు ప్రభుత్వ సిబ్బంది పాల్గొన్నారు.



# చింతలవాడలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ కార్యక్రమం ఘన విజయం

## ప్రజల విశేష స్పందన.. భారీగా హాజరైన కాంగ్రెస్ నాయకులు -- ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన కల్పింపు

**నీలగిరి వార్త**

తాండూర్ మండలంలోని చింతలవాడలో ఈరోజు నిర్వహించిన ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రజల విశేష స్పందన మధ్య విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి టీపీసీసీ జనరల్ సెక్రటరీ శ్రీ కాశిపాక రాజేష్, బెల్లంపల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీ కాజా పాషా, తాండూర్ వఫ్లీ పటేల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రజలకు ఎస్ఐఆర్ కార్యక్రమం ప్రాముఖ్యతను వివరించి, ఓటరు నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో నాయకులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# బి ఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరిన ముబారక్పూర్ సర్పంచ్ జామ జయయ్య

## గ్రామ అభివృద్ధి కోసమే పార్టీ మారాను

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

నవాబుపేట్ మండల పరిధిలోని ముబారక్పూర్ గ్రామ సర్పంచ్ జామ జయయ్య. బి ఆర్ ఎస్ వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాడు ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ పార్టీలో చేరానని అన్నారు గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశగా నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు అదేవిధంగా నూతనంగా ఎన్నికైన మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు కొండల్ యాదవ్ తో కలిసి పని చేయడానికి కృషి చేస్తానని తెలిపారు ముబారక్పూర్ గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తానని నాపై నమ్మకంతో గ్రామ సర్పంచిగా గెలిపించిన ప్రజలకు పార్టీ మారినందుకు అన్యతగా భావించొద్దని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేసి గ్రామానికి అధిక నిధులు తీసుకువస్తానని తెలిపారు గ్రామ అభివృద్ధికి కార్యవర్గం ప్రజలు సహకరించాలని తెలిపారు.






# నూతనంగా ఎన్నికైన సర్పంచుల అధ్యక్షుడు కొండల్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలిపిన

## చించల్పేట్ గ్రామ సర్పంచ్. గుడిసె అనసూయ అనంత రాములు

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవబుపేట్ మండలం**

నవాబుపేట్ మండల సర్పంచ్ ల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ కు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ అనసూయ అనంతరం ను తెలిపారు ఆయన మాట్లాడుతూ కొండల్ యాదవ్ మంచి మనసున్న వ్యక్తి అలాంటి వ్యక్తికి సర్పంచ్ ల అధ్యక్షుడుగా ఎన్నుకోవడం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేసిన కొండల్ యాదవ్ చిన్న వయసులోనే గ్రామ సర్పంచిగా గెలుపు పొందడం మండలంలోని భారీ మెజార్టీ గెలుపొందిన కొండల్ యాదవ్ కు మండల సర్పంచ్ ల అధ్యక్షులుగా పదవి రావడం చాలా గర్వకారణం ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ఉప సర్పంచ్ బాలరాజు, అశోక్ ముదిరాజ్, రామ్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



# ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకున్న చిన్నారి

## చిన్నారిని అభినందించిన మంకమ్మతోట మున్నూరు కాపు సంఘం నాయకులు

**కరీంనగర్ జూలై 07 నీలగిరి వార్త**

కరీంనగర్ మంకమ్మతోటకు చెందిన ఐదేళ్ల చిన్నారి బొబ్బిలి నిధిశ్రీ పటేల్ ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్--2026లో స్థానం సంపాదించడంతో మంకమ్మతోట మున్నూరు కాపు సంఘం ఘనంగా అభినందించింది. ఒక నిమిషంలో 112 తైక్వాండో కిక్స్ ప్రదర్శించి ఈ ఘనత సాధించిన నిధిశ్రీ భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి దేశానికి మంచి పేరు తీసుకురావాలని సంఘం అధ్యక్షుడు ముప్పిడి సునీల్ కుమార్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు కర్ర రామలింగారెడ్డి, పల్లె రామచంద్రం, దిండిగాల రమేష్, గుర్రాల వెంకటరమణ, ఎన్నం దేవేందర్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.



# మొహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లో ఎస్ఐఆర్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్

**నీలగిరి వార్త**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (SIR) కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ మంగళవారం మొహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లో పర్యటించి ఎస్ఐఆర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట మొహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామం, పోలింగ్ స్టేషన్ నెం. 251ను సందర్శించి బూత్ లెవల్ అధికారి (BLO), సూపర్వైజర్, తహసీల్దార్‌తో కలిసి ఇంటింటి ఎన్యూమరేషన్, ఓటరు వివరాల ధృవీకరణ, దరఖాస్తుల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్, బంజేపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్ పనులను సమీక్షించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, తహసీల్దార్‌తో మాట్లాడి ఇంటింటి సర్వే, ఫారాల స్వీకరణ, ఓటరు వివరాల నమోదు, డిజిటైజేషన్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ పర్యటనలో సంబంధిత తహసీల్దార్లు, బూత్ లెవల్ అధికారులు (BLOలు), సూపర్వైజర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి కామారెడ్డి జిల్లా గారి చే జారీ చేయనైనది.



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్, మేయర్

**కరీంనగర్ జూలై 07 నీలగిరి వార్త**

కరీంనగర్ 25వ డివిజన్ బుట్టిరాజరాం కాలనీలో రూ.20 లక్షల సుడా నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక కార్పొరేటర్ గంట శ్రీనివాస్ ప్రతిపాదనల మేరకు ఈ పనులు చేపట్టినట్లు సుడా చైర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు సమీకరించి మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంట కల్యాణి, దండి రవీందర్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, అగ్గడి జగన్‌తో పాటు పలువురు నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.





# దోస్త్--2026 ప్రవేశాల్లో రాష్ట్రంలో ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ కళాశాలకు ప్రథమ స్థానం

**కరీంనగర్ జూలై 07నీలగిరి వార్త**

దోస్త్--2026 డిగ్రీ ప్రవేశాల్లో కరీంనగర్‌లోని ఎస్.ఆర్.ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) రాష్ట్రవ్యాప్తంగా 1,561 అడ్మిషన్లతో ప్రథమ స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. రామకృష్ణ తెలిపారు. మూడు విడతల కౌన్సెలింగ్ ద్వారా ఈ ప్రవేశాలు పూర్తయ్యాయని, మిగిలిన సీట్లను దోస్త్ స్పెషల్ ఫేజ్ ద్వారా భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇంకా సీట్లు పొందని విద్యార్థులు స్పెషల్ ఫేజ్‌ను వినియోగించుకోవాలని సూచించారు. అలాగే జూలై 10 నుంచి 13 వరకు ఇంట్రా-కాలేజ్ ఫేజ్ ద్వారా కోర్సుల మార్పు కోసం వెబ్ ఆప్షన్లు నమోదు చేసుకోవచ్చని, జూలై 14న అలాట్‌మెంట్ విడుదల కానుందని తెలిపారు. రాష్ట్రంలో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా కళాశాల అధ్యాపకులు, అధికారులు, సిబ్బంది ప్రిన్సిపాల్‌ను అభినందించారు.



# ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి గడ్డం ఇందుప్రియ ఢిల్లీలోని ఆల్ ఇండియా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు ఆల్కలాంబ నివాసంలో ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలు, మహిళా సాధికారతకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై విస్తృతంగా చర్చించారు. అలాగే, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, మహిళలను పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా భాగస్వాములను చేయడం, ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా చేరవేయడంపై అభిప్రాయాలను పరస్పరం పంచుకున్నారు. ఈ సందర్భంగా గడ్డం ఇందుప్రియ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, పార్టీ బలోపేతం కోసం తాను నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.





# ఎస్ఐఆర్ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ విక్టర్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా అదనపు కలెక్టర్ మంగళవారం మొహమ్మద్‌నగర్, నిజాంసాగర్ మండలాల్లో పర్యటించి ఎస్ఐఆర్ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మొదట మొహమ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి గ్రామం, పోలింగ్ స్టేషన్ నెం. 251ను సందర్శించి బూత్ లెవల్ అధికారి, సూపర్వైజర్, తహసీల్దార్‌తో కలిసి ఇంటింటి ఎన్యుమరేషన్, ఓటరు వివరాల ధృవీకరణ, దరఖాస్తుల స్వీకరణ, డిజిటైజేషన్ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం నిజాంసాగర్ మండలంలోని సుల్తాన్‌నగర్, బంజేపల్లి గ్రామాల పోలింగ్ కేంద్రాలను సందర్శించి అక్కడ కొనసాగుతున్న ఎస్ఐఆర్ పనులను సమీక్షించారు. బీఎల్‌వోలు, సూపర్వైజర్లు, తహసీల్దార్‌తో మాట్లాడి ఇంటింటి సర్వే, ఫారాల స్వీకరణ, ఓటరు వివరాల నమోదు, డిజిటైజేషన్ పనుల పురోగతిపై ఆరా తీశారు. ఈ పర్యటనలో సంబంధిత తహసీల్దార్లు, బూత్ లెవల్ అధికారులు, సూపర్వైజర్లు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.



# వెంకటంపల్లి గ్రామంలో ఎంఆర్‌ఎంపిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

## ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరీ వెంకటేష్ మాదిగ జెండా ఆవిష్కరణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో ఎంఆర్‌ఎంపిఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆవునూరీ వెంకటేష్ మాదిగ జెండా ఎగరవేయడం జరిగింది. మరియు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి జన్మదిన వేడుకలను నిర్వహించడం జరిగింది... ఈ కార్యక్రమంలో వెంకటంపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ సభ్యులు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవునూరి ప్రభాకర్ మాదిగ, కట్కూరు లక్ష్మణ్ మాదిగ, ఆవు నూరి దేవయ్య మాదిగ, మంకు రాజు మాదిగ, నేదురీ నరసయ్య మాదిగ, మంకు మల్లయ్య మాదిగ, ఆత్మ కమిటీ డైరెక్టర్ బండ శ్రీనివాస్ యాదవ్ గ్రామ ఉపసర్పంచ్ వెలిచాల మల్లేశం, రెడ్డి సంఘ నాయకులు ఉట్కూరి సురేందర్ రెడ్డి, గ్రామా అన్ని కులస్తుల నాయకులు పసునూరి శ్రీనివాస్, పసునూరి పరశురాములు, కటకం ఉషయ గోగురి కృష్ణారెడ్డి, ఆవునూరు సతీష్ అన్ని కుల సంఘ నాయకులు మాదిగ కుల సంఘ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది అని తెలిపారు.



# కామారెడ్డి ఆసుపత్రి ముందు ఆసుపత్రి కార్మికులు ధర్నా






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్ కి వినతిపత్రం మరియు అనంతరం కామారెడ్డి ఆసుపత్రి ముందు ఆసుపత్రి కార్మికులు ధర్నా నిర్వహించడం జరిగింది. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ శానిటేషన్. పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్ కార్మికులకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7, 8 తేదీల్లో నిరసన ధర్నా నిర్వహించి జులై 9వ తేదీన రాష్ట్ర కమిషనర్ హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు మహాధర్న నిర్వహిస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ మరియు వర్కర్స్ యూనియన్ డిమాండ్ చేస్తుంది.

ఈ సందర్భంగా ఈ ధర్నా కు ముఖ్య అతిథిగా మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్. దశరథ్ ఏఐటీయుసి జిల్లా కార్యదర్శి పి.బాలరాజ్ మాట్లాడుతూ, ఆస్పత్రిలో పనిచేస్తున్న కార్మికులకు నాలుగు సంవత్సరాలుగా కాల పరిమితి టెండర్లను పిలవడం జరిగింది, టెండర్ల షెడ్యూల్లో జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు చెల్లించాలని ఉంది మరియు కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ మినహాయింపు రూపాయలు రూ.13500 రావాల్సి ఉంది కానీ గత నాలుగు సంవత్సరాలుగా కార్మికులకు కేవలం రూ.11 వేల రూపాయలు జీతం మాత్రమే చెల్లిస్తున్నారు. టెండర్ల పిలిచే సమయంలో అధికారులు, కాంటాక్ట నిర్లక్ష్యశీ వలన కార్మికులు గత నాలుగు సంవత్సరాలుగా తక్కువ జీతం పొందుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులు జీవించాలంటే కనీస వేతనం రూ.26,000 ఉండాలి. కార్మిక సంఘాలన్నీ నిర్ణయించి దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేయుచున్న కార్మికులకు కూడా కనీస వేతనం రూ.26,000 వచ్చే విధంగా టెండర్ లో పొందుపరిచి అమలు చేయాలని నాలుగు పండగ, నాలుగు జాతీయ, 15 వరకు అర్జిత సెలవులు అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సక్రమంగా జమ చేయాలని, బోనస్ చట్ట ప్రకారం సంవత్సరానికి ఒక నెల వేతనం బోనస్ గా చెల్లించాలని డిమాండ్తో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెడికల్ ఎంప్లాయిస్ వర్కర్స్, యూనియన్ రాష్ట్ర నాయకులు ఎల్. దశరథ్, ఏఐటీయుసి కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి.బాలరాజ్, ఏఐటీయూసీ నాయకులు, ఎం ప్రవీణ్, కామారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కార్మికులు జిల్లా అధ్యక్షులు కే. శ్రీనివాస్, ఎండి రఫీక్. సునీత విజయలక్ష్మి. పద్మ. భారతి అఖిల ఫౌజియా. బైరమ్మ, కల్పన, రజిత, నాగలక్ష్మి, లక్ష్మి, మమత, సందీప్, దశరథ్, నర్సింలు, భాస్కర్, గంగాధర్. సంగమేశ్వర్ శ్రీకాంత్, మల్లేష్, నర్సింలు గౌతమ్, లక్ష్మణ్ లు ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కామారెడ్డి పట్టణంలో పలు కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్









**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం పలు కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎస్ఐఆర్ సర్వే, డ్రై డే, పాఠశాల తనిఖీ, వనమహోత్సవ కార్యక్రమాల పరిశీలనప్రత్యేక ఓటరు జాబితా సవరణ– ఎస్ ఐ ఆర్కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు.

### ఫారమ్ సేకరణ ప్రక్రియ

అర్హులైన ప్రతి ఓటరుని గుర్తించి, వారి వివరాలను సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.

ఫారమ్ సేకరణ సమయంలో పారదర్శకత పాటించి, ఎవరూ మినహాయింపుకాకుండా ప్రతి అర్హుడి పేరు జాబితాలో చేరేలా చూడాలని సూచించారు.

బూత్ లెవల్ ఆఫీసర్లు ప్రజల ఇళ్లకు వెళ్లి, అవసరమైన ఫారమ్‌లు సేకరించి, వాటిని సమయానికి సంబంధిత కార్యాలయాలకు అందజేయాలని ఆదేశించారు.

### డిజిటలైజేషన్ ప్రక్రియ:

సేకరించిన ఫారమ్‌లను డిజిటలైజేషన్ చేసి, ఆధునిక సాంకేతికతను వినియోగించి డేటా ఖచ్చితత్వాన్ని నిర్ధారించాలని కలెక్టర్ సూచించారు.

డేటా ఎంట్రీలో పొరపాట్లు జరగకుండా, ప్రతి ఫారమ్‌ను రెండుసార్లు ధృవీకరించాలని ఆదేశించారు.

డిజిటలైజేషన్ పూర్తయిన తర్వాత, ఓటరు జాబితా తుది రూపంలో ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.

### జిల్లా కలెక్టర్ సూచనలు:

ప్రజాస్వామ్య ప్రక్రియలో ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా నమోదు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

బిఎల్ఓ లు, సూపర్వైజర్లు, తహశీల్దార్‌లు సమన్వయంతో పనిచేసి, సమయపాలన పాటించాలని ఆదేశించారు.

ప్రజల్లో అవగాహన కల్పించేందుకు పాఠశాలలు, కళాశాలలు, స్వయం సహాయక సంఘాలు ద్వారా ప్రచారం చేయాలని సూచించారు.

డ్రై డే కార్యక్రమంలో భాగంగా ప్రజలు తమ ఇళ్లలో, పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ సూచించారు. దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ, మలేరియా వంటి కాలానుగుణ వ్యాధులను నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు.

### - ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తనిఖీ:

వార్డు నెం.35లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలును కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.

### -వనమహోత్సవ కార్యక్రమం:

పాఠశాల ప్రాంగణంలో వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని విద్యార్థులు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ఎన్.వై. గిరి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, 35వ వార్డు కౌన్సిలర్ బోజన్నగారి వినోద, తహశీల్దార్ హిమబిందు మరియు విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ విధంగా జిల్లా కలెక్టర్ పర్యటనలో ప్రజా ఆరోగ్యం, విద్యా సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ప్రజాస్వామ్య ప్రక్రియలపై దృష్టి సారించడం ద్వారా సమగ్ర అభివృద్ధి లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం జరిగింది.

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**



మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, ఎస్సై జిల్లెళ్ళ రమేష్ రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అందేలా చూడాలని చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు అన్నారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్, సీడ్స్ దుకాణాలు, ఆగ్రో రైతు సేవా కేంద్రాల్లో మంగళవారం టాస్క్ ఫోర్స్ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి రికార్డులను పరిశీలించారు. దుకాణాల నిర్వహణ, విక్రయ విధానాలు, నాణ్యత ప్రమాణాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దుకాణ నిర్వాహకులు స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డులు, కొనుగోలు అమ్మకాల ఇన్వాయిసులు, లైసెన్స్ వివరాలను సక్రమంగా నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. విత్తనాల ఎక్స్‌పైరీ తేదీలు, నాణ్యత ప్రమాణాలు, నిల్వ విధానాలను వ్యవసాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని వారు స్పష్టం చేశారు. రైతులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్లు తీసుకోవాలని, గడువు తేదీలు, నాణ్యతను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు. ఈ తనిఖీల్లో చందుర్తి మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు, చందుర్తి మండల ఎస్సై జిల్లెళ్ళ రమేష్ పాల్గొన్నారు.

# అంతర్ జిల్లా స్థాయిలో సెల్‌ఫోన్‌లు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న ఇద్దరు నిందితులు అరెస్టు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారినకి జ్యుడీషియల్ రిమాండ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ వీర ప్రసాద్ రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో అంతర్ జిల్లా స్థాయిలో సెల్‌ఫోన్‌లు మరియు ద్విచక్ర వాహనాలను దొంగతనం చేస్తున్న ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి, వారిని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించినట్లు ఇన్‌స్పెక్టర్ శ్రీ వీర ప్రసాద్ తెలిపారు.తేదీ 07జూలై న వేములవాడ టౌన్ పరిధిలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు కరీంనగర్‌కు చెందిన దుర్గం సాయి కృష్ణ (23 సంవత్సరాలు) మరియు లిఎస్‌కే సల్మాన్ (25 సంవత్సరాలు) లిగా గుర్తించారు.విచారణలో నిందితులు కరీంనగర్ మరియు వేములవాడ ప్రాంతాల్లో సెల్‌ఫోన్‌లు, మోటార్ సైకిళ్లు మరియు ఇతర వస్తువుల దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నారు. వీరి వద్ద నుండి ఒక దొంగిలించిన లిహీరో స్ప్లెండర్ మోటార్ సైకిల్)తో పాటు మొత్తం 5 సెల్‌ఫోన్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.నిందితులు దొంగిలించిన వస్తువులను విక్రయించి, వచ్చిన డబ్బును మద్యం సేవించడం మరియు ఇతర విలాసాలకు ఖర్చు చేసినట్లు విచారణలో వెల్లడైంది. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ వీర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలు తమ ఇళ్లకు తాళాలు వేయకుండా బయటకు వెళ్లకూడదని, విలువైన వస్తువులను నిర్లక్ష్యంగా ఉంచవద్దని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు.



గతంలో ఈ ఇద్దరి నిందితులపై కరీంనగర్ మరియు కొత్తపెల్లీ పోలీస్ స్టేషన్లో దొంగతనం మరియు గంజాయి కేసులో నమోదు అయి జైలు కూడా వెళ్ళినారు అంతర్ జిల్లా సెల్‌ఫోన్ మరియు ద్విచక్ర వాహన దొంగలను అరెస్ట్ చేసి, దొంగిలించబడిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో విశేష కృషి చేసిన ఎస్ఐ శ్రీ రామ్మోహన్, పీసీ గోపాల్, పీసీ ఖాజా ఇమ్రానుద్దీన్ మరియు పీసీ సల్మాన్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ వీరప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చల్మెడ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మాజీ ఉపసర్పంచ్ దండు శ్రీనివాస్ తండ్రి దండు ముత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట జిల్లా అధ్యక్షుడు తోట అగయ్య మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య సెస్ వైస్ చైర్మన్ తిరుపతి సీనియర్ నాయకులు రాఘవ రెడ్డి, గోపు పరశురాము, ప్రతాప్ రెడ్డి, శివ తదితరులు ఉన్నారు.





# డబుల్ మర్డర్ కేసులో నిందితుడికి జీవిత ఖైదు..

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

నేరం చేసిన వారు శిక్ష నుండి తప్పించుకోలేరు.. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే. గంబిరావుపేట పోలీస్ స్టేషన్ లో నమోదైన రెండు హత్య కేసులో నిందుతుడికి యావజ్జీవకారాగార (జీవితఖైదు) శిక్ష, విధించినట్లు మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాననాయమూర్తి నీరజ తీర్పు వెల్లడించినట్లు ఎస్పీ మహేష్ బి. గితే ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన వంగా సందీప్ రెడ్డి భూ వివాదాల నేపథ్యంలో ఇద్దరిని దారుణంగా హత్య చేశాడని తెలిపారు. 2018 మార్చి 17న బీనబోయిన దేవయ్యను కత్తితో దాడి చేసి చంపగా, 2022 జూలై 31న మాన్నె నరసింహులును గొడ్డలితో దాడి చేసి హతమార్చాడని అన్నారు. గంభీరావుపేట పోలీసులు కేసులు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి నిందితుడిని రిమాండ్‌కు తరలించి, అనంతరం కోర్టులో చార్జిషీట్లు దాఖలు చేశారని అన్నారు. కోర్టు విచారణలో భాగంగా అదనపు ఎస్పీ చంద్రయ్య పర్యవేక్షణలో పోలీసులు పక్కా సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించాగా, ప్రాసిక్యూషన్ తరపున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంటా శ్రీనివాస్ వాదనలు వినిపించగా, శాస్త్రీయ మరియు సాంకేతిక సాక్ష్యాలను పరిగణనలోకి తీసుకున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి నిందితుడికి యావజ్జీవకారాగార శిక్షను ఖరారు చేశారని అన్నారు.సమాజంలో నేరం చేసిన వారు ఎంతటివారైనా శిక్ష నుండి తప్పించుకోలేరని స్పష్టం చేశారు. పోలీసుల వ్యూహాత్మక దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతోనే నిందితుడికి శిక్ష పడిందని, భవిష్యత్తులో కూడా ఇలాంటి కేసుల్లో కఠినమైన శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.నేరస్తులకు శిక్ష పడేలా చొరవ చూపిన అదనపు ఎస్పీ చంద్రయ్య, అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ పెంటా శ్రీనివాస్,



డీఎస్పీ నాగేంద్రచారి, మరియు సిఐ లు మొగిలి, బన్సీలాల్, వెంకటేష్, కోర్ట్ మానిటరింగ్ ఎస్.ఐ రవీందర్ నాయుడు, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాస్, గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్,కోర్టు మానిటరింగ్ కానిస్టేబుల్ నవీన్ లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

# వేములవాడ లో విత్తన పురుగు మందుల ఫర్టిలైజర్ డీలర్ల షాప్ లో తనిఖీలు

## జిల్లా టాస్క్ ఫోర్స్ బృందం ఆకస్మిక తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని విత్తన మరియు పురుగు మందుల డీలర్ల షాప్ లో తనిఖీలు నిర్వహించి పలు రికార్డులు తనిఖీలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు ఏవైనా తప్పుగా బ్రాండ్ చేయబడిన రసాయనాలను మరియు ఎరువులు అమ్మినట్లయితే మేము చట్టప్రకారం మేము చర్యలు తీసుకుంటామని మరియు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్మితే కటిక చర్యలు తీసుకుంటామని షాపులు మూసివేస్తామని జిల్లా వ్యవసాయ అధికారి జిల్లా అఫ్జల్ బేగం సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు మండల వ్యవసాయ అధికారి సాయి కిరణ్ ఫర్టిలైజర్ దుకాణదారులకు హెచ్చరించారు.







# వేములవాడ రాజన్న ఆలయ అక్రమ నియామకాలపై చర్యలు తీసుకోవాలి

**స్థానికేతరులకు ఉద్యోగాలివ్వడంపై బీజేపీ పట్టణ శాఖ మండిపాటు**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

శ్రావణ మాసం నుంచి భక్తులకు రాజన్న గర్భగుడి దర్శనాలు కల్పించాలి చర్యలు తీసుకోపోతే వేములవాడ బంద్'కు పిలుపు బీజేపీ పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ హెచ్చరిక దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ నియామకాల్లో జరిగిన అవకతవకలపై తక్షణమే విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని, నిబంధనలకు విరుద్ధంగా చేరిన వారిని విధుల్లోంచి తొలగించాలని వేములవాడ పట్టణ బీజేపీ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గత రెండు రోజులుగా రాజన్న ఆలయ నియామకాలపై వస్తున్న కథనాలు చూస్తుంటే ఆలయ ఈవో చట్టబద్ధమైన నియమావళిని పూర్తిగా తుంగలో తొక్కారని స్పష్టమవుతోందని విమర్శించారు. రాజన్న ఆలయ అభివృద్ధి జరిగితే తమకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎంతోకాలంగా స్థానిక యువత వేచి చూస్తోందని, కానీ అధికారుల నిర్వాకం వల్ల స్థానిక నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నిబంధనలను బేఖాతరు చేస్తూ స్థానికేతరులకు ఉద్యోగాలు కల్పించడాన్ని బీజేపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందన్నారు. జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంలో చొరవ తీసుకుని, అక్రమ నియామకాలకు కారణమైన అధికారులపై మరియు అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

**అభివృద్ధి పేరిట రాజన్నను ప్రజలకు దూరం చేశారు..**

వేములవాడ పట్టణ అభివృద్ధి పేరిట రాజన్నను వేములవాడ ప్రజలకు, భక్తులకు దూరం చేశారని శ్రీధర్ తీవ్రంగా ఆరోపించారు. గతంలో రాజన్న ఆలయ దర్శనాలు నిలిపివేసే సమయంలో వేములవాడ ఎమ్మెల్యే గారు స్థానిక ప్రజలకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు ఓపెన్ స్లాబ్‌లో సమావేశం ఏర్పాటు చేసి, మొన్నటి సమ్మక్క జాతర మరియు మహాశివరాత్రి నాటికే భక్తులకు గర్భగుడి దర్శనం అందిస్తామని నమ్మబలికారని గుర్తుచేశారు. కానీ మాట తప్పి, ఇప్పుడు అధికారుల ద్వారా వచ్చే సంవత్సరం నుంచి దర్శనాలు ప్రారంభిస్తామని చెప్పించడం పట్టణ ప్రజలను మోసం చేయడమేనని మండిపడ్డారు.అభిషేక ప్రియుడైన





రాజన్నను దర్శించుకునే భాగ్యాన్ని రాబోయే శ్రావణ మాసం నుంచే వేములవాడ పట్టణ ప్రజలకు, భక్తులకు కల్పించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ శ్రావణ మాసంలో దర్శనాలు పునరుద్ధరించకపోతే వేములవాడ ప్రజలందరినీ మమేకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు, నిరసనలు చేపడుతామని, అవసరమైతే 'వేములవాడ బంద్'కు పిలుపునిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా భీమన్న గుడిలో స్థానికుల దర్శనాలకు ఎలాంటి ఇబ్బందులు కలిగించినా ఊరుకునేది లేదని స్పష్టం చేశారు.

ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా నాయకులు, కౌన్సిలర్ కుమ్మరి శంకర్, కౌన్సిలర్లు చిన్న ముత్యం, వంగల శీను, పార్టీ ముఖ్య నాయకులు కోల కృష్ణస్వామి, రేగుల మల్లికార్జున్, పిన్నింటి హనుమన్లు, రేగుల శ్రీకాంత్, గుడిసె మనోజ్, చిక్కుడు మల్లేశం, అన్నం నరసయ్య, రఘుపతి, నేరెళ్ల సాయి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడలో లంపి వ్యాధి నివారణకు ఉచిత టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపాల్ చైర్మన్ పుల్కం రాజు

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**


రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపాల్ 15 వ వార్డ్ లో ఆవు జాతి పశువులను లంపి స్కిన్ డిసీజ్ (ాబఎజూఎ ాఎఱఅ ణఱంముంవ) నుంచి రక్షించేందుకు హన్మక్కపల్లిలో ఉచిత టీకాల కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు హాజరై టీకాల కార్యక్రమాన్ని పరిశీలించి, పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని సూచించారు. లంపి వ్యాధి నివారణలో టీకాలు అత్యంత ప్రభావవంతమైనవని తెలిపారు. ఈ సందర్భంగా పాడి రైతులకు లంపి వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పశువుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పలువురు రైతులు తమ పశువులకు ఉచితంగా టీకాలు వేయించుకొని సేవలను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ అర్బన్ పశు వైద్య అధికారి డాక్టర్ రామకృష్ణ సాడిగె, పశువైద్య సిబ్బంది శంకర్ గౌడ్, గోపాల మిత్ర సూపర్‌వైజర్ రాంరెడ్డి, గోపాల మిత్రలు రాజు, శ్రీనివాస్, పాడి రైతులు బుర్ర ఎల్లయ్య, ఉమాపతి, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడలో ద్విచక్ర వాహనదారుడి పై కూలిన చెట్టు స్పందించిన అగ్నిమాపక సిబ్బంది

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం కోనాయిపల్లి నాగయ్యపల్లి శివారులో మెయిన్ రోడ్డుపై ఓ వ్యక్తి తన బైక్‌పై వెళ్తుండగా, ఒక్కసారిగా ఓ భారీ వృక్షం రోడ్డుపై కూలిపడింది. అయితే, ఆ సమయంలో వాహనదారుడు అప్రమత్తంగా వ్యవహరించడం, క్షణాల వ్యవధిలో చెట్టు పక్కకు పడటంతో అతనికి ఎలాంటి గాయాలు కాకుండా ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ప్రమాదంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది .వెంటనే స్పందించిన అగ్నిమాపక సిబ్బంది ఇంచార్జి అధికారి సాయిలు ఆధ్వర్యంలో వృక్షాన్ని రోడ్డు నుంచి తప్పించి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించడం తో వాహనదారులకు ఇబ్బంది తొలగించడం జరిగింది అగ్నిమాపక సిబ్బంది స్థానికులు పాల్గొనడం జరిగింది.





# వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఎస్ఐఆర్‌పై బీఎల్ఓలతో సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు









**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బిఎల్ఒ లకు ఓటర్లు అందరు సహకరించాలి: చైర్మన్ పుల్కం రాజు ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధికారులకు సూచించారు. మంగళవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లోకేష్‌తో కలిసి బీఎల్ఓలతో ఎస్ఐఆర్ పురోగతిపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో బీఎల్ఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రతి ఓటరికి పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు తన పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదై ఉందో లేదో తప్పనిసరిగా పరిశీలించుకోవాలని తెలిపారు. ప్రజల్లో ఎలాంటి అపోహలు, సందేహాలకు తావులేకుండా సరైన సమాచారాన్ని అందించడం బీఎల్ఓలు, బీఎల్ఏలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, రాజకీయ పార్టీల ఉమ్మడి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ విధులు నిర్వహిస్తున్న బీఎల్ఓలకు ఎలాంటి సమస్యలు ఎదురైనా స్థానిక కౌన్సిలర్లు లేదా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో ఇప్పటివరకు ఎస్ఐఆర్ కార్యక్రమం ఎంత శాతం పూర్తయిందనే విషయంపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. మిగిలిన ప్రక్రియను కూడా పకడ్బందీగా పూర్తి చేసి, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని చైర్మన్ పుల్కం రాజు అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ లోకేష్, మేనేజర్ సంపత్ రెడ్డి, బిఎల్ఒ లు, సిబ్బంది పాల్గొన్నారు.


# ప్రముఖ యూట్యూబ్ ఆర్టిస్ట్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు మారం ప్రవీణ్ కుమార్ త్వరగా కోలుకోవాలి

**మనకు తోచిన సహాయం చేసి మన వంతు సహకారం అందిద్దాం**

**కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి**

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

సీనియర్ డాన్స్ మాస్టర్ ప్రముఖ యూట్యూబ్ ఆర్టిస్ట్ తెలంగాణ ఉద్యమ కళాకారుడు ఇండస్ట్రీ ఆఫ్ తెలంగాణ ఫోక్ సంస్థ ఫౌండర్ మెంబర్ మరియు మెగాస్టార్ చిరంజీవి అభిమాని మారం ప్రవీణ్ కుమార్ పప్పీ అనారోగ్యం పడిన పడటంతో కుటుంబ సభ్యు లు ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కార్తికేయ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో చేర్పించగా విషయం తెలుసుకొని తేదీ 6-7-2026 సోమవారం సాయంత్రం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం ఉపాధ్యక్షులు సీనియర్ యూట్యూబ్ కళాకారులు కనపర్తి హనుమాన్ కార్తికేయ హాస్పిటల్ లో ప్రవీణ్ కుమార్ ని వారి ఆరోగ్య వివరాలను తెలుసుకుని ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని భగవంతుని వేడుకున్నారు. అనంతరం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి మాట్లాడుతూ వైద్యులు తాత్కాలిక చికిత్స అందించి హైదరాబాద్ లోని కార్పోరేట్ ఆసుపత్రిలో చేర్పించాలని వైద్యానికి దాదాపు 35 లక్షల నుండి 50 లక్షల వరకు ఖర్చు అవుతుందని తెలపడం జరిగింది దీంతో ఆర్థిక పరిస్థితులు బాగాలేక మారం ప్రవీణ్ ఇంటికి రావడం జరిగింది ప్రస్తుతం అతను అనారోగ్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది గతంలో ఇతను కళా రంగంలో రాణిస్తూ సామాజిక సేవలో పాలుపంచుకుంటూ ఎంతోమందికి ఆపద సమయంలో అండగా నిలిచారు కానీ ఇతనికి ఇలాంటి క్లిష్టమైన పరిస్థితి రావడం బాధాకరమైన విషయం కావున ఆయన నరాల సర్జరీ మరియు లివర్ ప్లాంటేషన్ కోసం అత్యవసర మైనది సుమారు 50 లక్షలతో కూడిన వైద్యం అవసరము అని వైద్యులు తెలిపారు చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడు తున్నారు ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు మనము మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందించాల్సిన అవసరం ఉంది కావున మారం ప్రవీణ్ కుమార్ తిరిగి కోలుకోవాలని వైద్య ఖర్చులకు తగిన ఆర్థిక తోడ్పాటు అందించాల్సిన సింది గా కళాకారుల పక్షాన కోరుతూ హైదరాబాద్ కార్పోరేట్ హాస్పిటల్ కు వెళ్తున్నారని తెలియజేస్తూ మీ యొక్క ఆర్థిక సహాయం కోరుతూ మీకు అందించే చిన్ని సహాయం ఒక నిండు ప్రాణాన్ని రక్షిస్తుంది దయతో విరాళాలు అందించేవారు గూగుల్ పే,ఫోన్ పే నెంబర్ 8125358565 కు మన వంతు సహాయం అందిద్దాం కళాకారులందరూ దయతో మీకు తెలిసిన కళా సంస్థలకు కళా పోషకులకు కళాకారులకు కళాభిమానులకు తెలియజేయుటకు కృషి చేస్తారని ఆశిస్తున్నాము.






# రాజన్న గుడిలో ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో స్థానికులనే నియమించాలి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ఇప్పటికే జరిగిన నియామకాలపై విచారణ చేపట్టాలిజిల్లా నిరుద్యోగ యువతీయువకులకు అన్యాయం జరుతుంటే అదిశ్రీనివాస్ ఏమి చేస్తున్నట్లు..బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు రాజన్న గుడిలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఎవైనా సరే..వాటిని రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులను భర్తీ చేయాలని, ముందుగా స్థానికులకు అవకాశాలు కల్పించాలని బీఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహారావు డిమాండ్ చేశారు. రాజన్న గుడిలో పలు విభాగాల్లో ఖాళీలున్నాయని పేర్కొంటూ గతంలో ఉన్న కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఇంటర్వ్యూ నిర్వహించిన విషయాన్ని ఆయన గుర్తుచేసారు. గతంలోస్థానికులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన విషయాన్ని ప్రస్తుతం పక్కన పెట్టి..పలువురు మంత్రుల సిఫారసులతో భర్తీచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో వేలాది మంది నిరుద్యగ యువతీ యువకులున్నారని, వారికి కావాల్సిన అన్ని అర్హతలున్నాయని పేర్కొన్నారు. అలాంటప్పుడు..స్థానికులను కాదని ఔట్ సోర్సింగ్ పోస్టుల్లో ఇతరులకు ఇవ్వడం కరెక్టు కాదన్నారు. అలాగే ఔట్ సోర్సింగ్‌పోస్టులు కావచ్చు...లేదా ఇతర పోస్టులు కావచ్చు.. భర్తీ విధానంలో పారదర్శకత ఉండాలని డిమాండ్ చేసారు. ముందుగా పోస్టులు ఉంటే.. వాటిని గుర్తించి ఒక పత్రిక ద్వారా నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. తద్వారా అర్హత ఉన్న అర్హులకు అవకాలు కల్పించాలే తప్ప దొడ్డి దారుల్లో భర్తీ చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఈ విధానం వల్ల అన్ని అర్హతలున్న నిరుద్యోగ యువతీ యువకులు ఉపాధి అవకాశాలు కొల్పోతారని పేర్కొన్నారు. అలాగే ఇప్పటికే మంత్రుల సిఫారసులతో భర్తీ జరిగిన ఔట్ సోర్సింగ్ పోస్టులపై విచారణ జరపాలని డిమాండ్‌చేసారు. ఇలా అడ్డదారుల్లో పోస్టులను భర్తీచేయడంతోపాటుగా స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు అన్యాయం జరుగుతుంటే అడ్డుకోవల్సిన బాధ్యత ప్రభుత్వ విప్ అదిశ్రీనివాస్ కు లేదా అని ప్రశ్నించారు. నిజంగా జిల్లా యువతీ యువకులకు న్యాయం జరగాలన్న చిత్తశుద్ధి అది శ్రీనివాస్ కు ఉంటే..పూర్తి స్థాయి విచారణకు అదేశించాలని డిమాండ్‌చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన తీరు మార్చుకోకపోయినా... లేదా ఇటువంటి పరిస్థితులు తిరిగి పునరావృతం అయినా యువతీయువకుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ విషయంలో నిరుద్యోగ యువతీ యువకుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ నిలుస్తుందని పేర్కొన్నారు. వెంటనే.. ఎన్ని పోస్టులు ఖాళీలున్నాయో.. పత్రిక ద్వారా ప్రకటించి... వాటి భర్తీచేసేందుకు చర్యలు తీసుకోవడంతో పాటుగా సదరు పోస్టుల్లో స్థానికులకు అవకాశం కల్పించాలని వారు డిమాండ్ చేసారు.



# అధిక ధరలు, నకిలీ ఎరువులపై ఉక్కుపాదం.. వట్టేములలో ఎరువుల దుకాణాల తనిఖీ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వానాకాలం సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టేముల గ్రామంలో రూరల్ ఏఎస్ఐ మజీద్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీల్లో ఎరువుల నిల్వలు, విక్రయాల రికార్డులు, లైసెన్సులు, ధరల పట్టికలు, స్టాక్ వివరాలను పరిశీలించారు. అధిక ధరలకు ఎరువులు విక్రయించడం, కృత్రిమ కొరత సృష్టించడం, నకిలీ లేదా నాసిరకం ఎరువులు అమ్మడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రూరల్ ఏఎస్ఐ మజీద్ హెచ్చరించారు.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని, ప్రతి రైతుకు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని దుకాణదారులకు సూచించారు. రైతులు కూడా ఎరువులు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవాలని, ఏవైనా అక్రమాలు గమనిస్తే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం అందించాలని కోరారు.వ్యవసాయ సీజన్ మొత్తం ఇలాంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు వినీత ఆధ్వర్యంలో ఏఈఓలు పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కామారెడ్డిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగడం లేదు

## మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ కాసర్ల గోదావరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :**

కామారెడ్డి లో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ సజావుగా సాగడం లేదని మున్సిపల్ వైస్ ఛైర్?పర్సన్? కాసర్ల గోదావరి అన్నారు. మంగళవారం మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ నివాసంలో మున్సిపల్ కౌన్సిలర్లు ప్రెస్ మీట్ నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ కామారెడ్డిలో ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీలో తీవ్ర జాప్యం ఎదురవుతుందన్నారు. 99 శాతం ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ జరిగిందనేది అవాస్తవమని, ఇప్పటికి సగం మందికి కూడా ఫారాలు అందలేదని తెలిపారు. బీఎల్ఓలు ప్రతి ఇంటికి తిరిగి ఫారాలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. క్షేత్రస్థాయిలో బీఎల్ఓలు ప్రజలను కలవడం లేదని, ఫారం నింపడంలో సహకరించడం లేదని, నచ్చిన చోట కూర్చుని పని చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే 14 రోజులు పూర్తయిందని, సమయం తక్కువగా ఉండటంతో అధికారులు వెంటనే చొరవ తీసుకుని అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు. దొంగ ఓట్లు ఉండకుండా ప్రతి ఒక్కరూ సహకరించాలని, కామారెడ్డిలో దొంగ ఓట్లతో కొంతమంది కౌన్సిలర్ల ఎన్నికల ఫలితాలు తారుమారయ్యాయని ఆమె గుర్తుచేశారు. అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, జులై 24 లోపు ప్రక్రియ పూర్తవుతుందా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇంటికి పిలిచి బెదిరించి రాయిస్తున్నట్టు సమాచారం ఉందని, ఇలాంటివి జరగకుండా కట్టడి చేయాలని కోరారు. బీఆర్ఎస్ తమ బీఎల్ఏల జాబితాను ఇచ్చామని, బీఎల్ఓలు బీఎల్ఏలను కలుపుకుని వెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కో అప్షన్ సభ్యుడు కుంబాల రవి యాదవ్, కౌన్సిలర్లు హఫీజ్, మహమ్మద్ మన్సూర్, మామిండ్ల లక్ష్మణ్, ఎజాజ్, నర్సింలు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి బల్వంత్ రావు పాల్గొన్నారు.



# బూరుగుపల్లి గ్రామంలో నిర్వహించిన ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జూలై 7,నీలగిరి వార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలోని బస్టాండ్ కూడలిలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఘణంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రమేష్ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరించి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్బంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్,. ఉపసర్పంచ్. అన్నాలదాస్ తిరుపతి,సాగి మహిపాల్ రావు, సాగి అజయ్ రావు,దూలం శంకర్ గౌడ్,బైర్శెట్టి సంపత్,దూలం బాలగౌడ్,గడ్డం స్వామి,గడ్డం నర్సయ్య,గడ్డం అంజయ్య,దూలం ఆంజనేయులు, దూలం తిరుపతి గౌడ్,ఆడెపు సంపత్,లంక హరిబాబు,తడగొండ అజయ్,ఆడెపు మహేష్,గడ్డం కొండయ్య,గడ్డం జూని,పైండ్ల మల్లేశం పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సహకార సంఘాలను బహుళ సేవా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తాం.

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.

**జయశంకర్ భూపాలపల్లి.నీలగిరి వార్త జూలై 07:**

సహకార సంఘాలను బహుళ సేవా కేంద్రాలుగా అభివృద్ధి చేసి, డిజిటలీకరణ, పారదర్శకత పెంచితే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార శాఖ 5వ స్థాపన దినోత్సవం సందర్భంగా "సహకార్ సే సమృద్ధి" నినాదంతో జూన్ 29 వ తేది నుండి జూలై 6 వరకు నిర్వహించిన సహకార వారోత్సవాలు అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార్ సే సమృద్ధి లక్ష్య సాధనకు సహకార ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిఏ సీఎస్ పరిధిలో సహకార చర్చా కార్యక్రమాలు, మొక్కల నాటడం, సభ్యత్వ నమోదు, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ సేవల అవగాహన, ఎఫ్ పి ఓలపై చైతన్య కార్యక్రమాలు, మహిళలు, యువతకు ప్రత్యేక సదస్సులు, ప్రభుత్వ సహకార రంగ కార్యక్రమాల ప్రచారం, ప్రదర్శనలు, క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. జూలై 6న ముగింపు కార్యక్రమంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన సహకార సంఘాలకు ప్రశంసా పత్రాలు అందజేసినట్లు తెలిపారు.అవార్డులు 1. ఉత్తమ సమగ్ర పాక్స్ -- గారేపల్లి పాక్స్ 2. ఆర్థిక సమ్మిళితం సేవల్లో ఉత్తమం -- మహాముత్తారం పాక్స్ 3. అత్యధిక సభ్యత్వ నమోదు -- చిట్యాల పాక్స్ 4. ఉత్తమ వృక్షారోపణ కార్య క్రమం -- ఘన్‌పూర్ (ములుగు) పాక్స్ 5. డిజిటల్ పరివర్తన కంప్యూటరీకరణ -- తాడిచెర్ల పాక్స్ 6. ప్రజా అవగాహన ఒ ప్రచారం -- చెల్పూర్ పాక్స్ 7. సహకార సేవల ప్రదర్శన -- మొగుళ్లపల్లి పాక్స్ 8. సోషల్ మీడియా ప్రచారం -- జంగేడు పాక్స్ 9. పరిశుభ్ర హరిత PACS -- రేగొండ పాక్స్ 10.సమగ్ర అమలులో ఉత్తమం -- మహదేవ్‌పూర్ పాక్స్ సహకార సంఘాలు రైతులు, మహిళలు, యువత, గ్రామీణ ప్రజల అభివృద్ధికి కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. సహకార రంగ అభివృద్ధికి కృషి చేస్తున్న అన్ని సహకార సంఘాల పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, రైతులు, మహిళా సంఘాలు, యువతను జిల్లా కలెక్టర్ అభినందించారు. సహకార్ సే సమృద్ధి లక్ష్య సాధనకు అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,సహకార అధికారి వాలియా నాయక్, సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# నూతన ఆవిష్కరణ, పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా వర్క్‌షాప్.

**.నీలగిరి వార్త జూలై 07:**

యువతలో ఉన్న వినూత్న ఆలోచనలకు పదును పెట్టడం, సరికొత్త సాంకేతికతను అందిపుచ్చుకోవడం ద్వారానే రాష్ట్రం, దేశం పారిశ్రామికంగా ముందడుగు వేస్తుందని జిల్లా పరిశ్రమల శాఖ జిఎం సిద్ధార్థ రెడ్డి తెలిపారు. జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని సామల గార్డెన్ నందు తేజస్ వర్క్‌షాప్ నిర్వహించారు.ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి జీఎం ఇండస్ట్రీస్ జనరల్ మేనేజర్ సిద్ధార్థ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నూతన ఆవిష్కరణలు, స్టార్టప్‌ల ఏర్పాటు, పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా వర్క్‌షాప్ నిర్వహించినట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పరిధిలోని DPIIT (Department for Promotion of Industry and Internal Trade) ప్రతినిధులు వర్చువల్ (ఆన్‌లైన్) విధానంలో ఔత్సాహికులకు అవగహన కల్పించారు. దేశంలో ఆవిష్కరణలను ప్రోత్సహించడం, పారిశ్రామిక రంగాన్ని బలోపేతం చేయడం మరియు సరికొత్త స్టార్టప్‌లకు ప్రభుత్వం అందిస్తున్న రకరకాల అవకాశాల గురించి అవగహన కల్పించారు.యువత, మహిళలే దేశ ప్రగతికి మూలమని తెలిపారు. కొత్త ఆవిష్కరణలతో ముందుకు వచ్చే వారికి సహకారం అందిస్తామని ఆయన తెలిపారు.ఈ వర్క్‌షాప్‌లో వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు పాల్గొని పారిశ్రామిక రంగంలో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించారు.టీజీక్ రమేష్ రాష్ట్రంలో స్టార్టప్‌లకు ఉన్న అనుకూల వాతావరణం గురించి వివరించారు.రీచ్ నుండి చరణ్ పరిశోధనలు, ఆవిష్కరణలను మార్కెట్‌కు ఎలా పరిచయం చేయాలో తెలిపారు. ?ఎం ఎస్ ఎం ఈ నుండి ధనుంజయ్ చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు లభించే ప్రభుత్వ పథకాలు, రాయితీలు మరియు స్వయం ఉపాధి మార్గాలపై అవగాహన కల్పించారు.?ఈ వర్క్‌షాప్‌నకు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో పాటు స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు. పరిశ్రమల స్థాపన, స్టార్టప్ నిర్వహణపై నిపుణులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు.




# న్యాయం చేయాలని బాధితుడి వినతి

**నీలగిరి వార్త:**



ఓ భూమికి సంబంధించిన విషయంలో తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని మంథని రాజగోపాల్ వేడుకున్నారు. మంథని మున్సిపల్ లో తన భూమి సర్వే నెంబర్ 1112లో రెండెకరాల భూమిని ఎండోమెంట్ భూమిగా నమోదు చేసి రెవెన్యూ అధికారులు నాకు అన్యాయం చేశారని, మరోవైపు మంథని మున్సిపల్ లోనే సర్వేనెంబర్ 94డిలో 26 గుంటల పట్టాదారు సువర్ణ శ్రీనివాస్ భూమి గతంలో ఎండోమెంట్ భూమిగా ఉండేదని, దానిని 1982లో మంథని పట్టణానికి చెందిన ఓ వ్యక్తి సొంత భూమిగా మార్చుకొని లబ్ధి పొందుతున్నారని వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

# ఓటర్లకు అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం

## సర్ ప్రక్రియ గడువు పెంచాలని డిమాండ్

## చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

**మండలం జూలై 7నీలగిరి వార్త**

ఓటర్లకు సర్ పై అవగాహన కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తన కుటుంబ సభ్యులతో సర్ కార్యక్రమంలో మాజి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ఓటర్ల జాబితాను సరిచేయడానికి, తొలగింపులను నివారించడానికి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పిలుపు నిచ్చారు.ఓటరు నమోదు, మీ ఓటు వివరాలు సరిగ్గా ఉన్నాయో లేదో స్థానిక బూత్ లెవల్ అధికారులను కలిసి లేదా అధికారిక పోర్టల్ ద్వారా తనిఖీ చేసుకోవాలని అన్నారు.ఈ సర్ తో వృద్ధులు, నిరక్షరాస్యులు, కొత్తగా పెళ్లయి అత్తారింటికి వెళ్లిన ఆడపడుచులు, తీవ్ర ఆందోళనలో ఉన్నారని, వారికి పూర్తిగా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బిఎల్ఓ లదే అన్నారు ఇప్పటివరకు రాష్ట్రములో ఇంతవరకు సర్ ప్రక్రియలో ఓటర్ల నమోదు శాతం ఎంత మేరకు అయిందో ప్రభుత్వం తెలపడం లేదని, ఎంత వరకు సజావుగా సాగుతుందో అర్థం కావడం లేదని అన్నారు.కేంద్ర ఎన్నికలు ఇచ్చే మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటించి మనం కూడా అప్రమత్తంగా ఉండాలని, లేకపోతే భారీ నష్టం జరుగుతుందని అన్నారు.



# కొండగట్టు అంజన్నను దర్శించుకున్న సంగీత దర్శకుడు నటుడు ఆర్పి పట్నాయక్

**జూలై 7నీలగిరి వార్త**

జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడు, నటుడు ఆర్పీ పట్నాయక్ కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్పి పట్నాయక్ కు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ ముఖ్య అర్చకుడు లక్ష్మణాచారి తీర్థప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనం అందించారు.ఈ సందర్భంగా ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ, కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారి దర్శనం ఎంతో ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. స్వామివారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ చెక్కిళ్ల అశోక్ పాల్గొన్నారు.



# గ్రంథాలయ భవణ నిర్మాణానికి స్థల పరిశీలన.

**నీలగిరి వార్త:**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాల మేరకు మహదేవ్‌పూర్ గ్రామనడిబొడ్డున గల 11-6 నెంబర్ గల (చౌకిధార్ చౌరస్తా) స్థలంలో గ్రంథాలయ భవణ నిర్మాణం కోసం స్థల పరిశీలన చేశారు. మహాదేవపూర్ లో గ్రంధాలయ భవన నిర్మాణానికి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాపు, సర్పంచ్ హసీనా బాను అక్బర్ ఖాన్, మాజీ ఎంపీపీ బి.రాణిబాయి,సింగిల్ విండో మాజీ చైర్మన్ వామన్ రావు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రెడ్డి, జీ పీ ఓ రాజశేఖర్, కార్యదర్శి కల్పన, బ్లాక్ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షుడు అస్రార్ ఖురేషీ, కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎం.డి. ఇర్షాద్, వార్డు సభ్యులు ఎం.డి. నయీముద్దీన్, పూసల హరీష్, గడ్డం స్వామి, మొహమ్మద్ బిన్ అలీ, నల్లబుగ్గ సమ్మయ్య,పడాల రాజమౌళి, చీర్లవంచ చంద్రశేఖర్‌తో పాటు గ్రామ పెద్దలు, యువత, మహిళలు, పాల్గొన్నారు.



# సిమెంటు రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**కమాన్ పూంనీలగిరి వార్త జూలై 7.**

ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు మంజూరు చేసిన నిధులతో రామగిరి మండలం బేగంపేటలోని రేణుక ఎల్లమ్మ ఆలయం వద్దకు మంగళవారం నూతన రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు కాంగ్రెస్ నాయకులు దాసరి శివ తెలిపాడు.మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో చేస్తున్న సిమెంటు రోడ్డు నిర్మాణంపై రైతులు గ్రామస్తులు పెద్దమ్మ తల్లి రేణుక ఎల్లమ్మ ఆలయాల భక్తులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి శ్రీధర్ బాబు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ పి.ఐ.సి. కమిటీ బాధ్యతల స్వీకరణ

**కరీంనగర్ జూలై 07(నీలగిరి వార్త**

కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పర్సన్ ఇన్-ఛార్జ్ (పిఐసి) చైర్మన్‌గా గడ్డం విలాస్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ సహకార ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు ఎన్నికలకు ముందు ఉన్న పాత పి.ఐ.సి. కమిటీని యథావిధిగా కొనసాగిస్తూ బాధ్యతలు అప్పగించారు. కమిటీ సభ్యులు మదుపు మోహన్, లక్ష్మణ్ రాజు, విద్యాసాగర్, సందీప్, ముక్క భాస్కర్, ముల లక్ష్మి, షామియోద్దీన్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్క రాజు కూడా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈఓ నునుగొండ శ్రీనివాస్, బ్రాంచ్ మేనేజర్ ఎలుక సుధాకర్ పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు:

**రామడుగునీలగిరి వార్త**

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 32వ ఆవిర్భావ దినోత్సవం రామడుగు తిరుమలాపూర్ ఒన్నారం వేధిర దత్తోజిపేట వెంకట్రావు పల్లె చిప్పకుర్తి గ్రామాలలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా రామడుగు గ్రామంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘ నాయకులు తిరుమలాపూర్ గ్రామ సర్పంచ్ మోడీ రవీందర్ ఉపసర్పంచ్ కట్ల రాములు మాజీ సర్పంచ్ బక్క శెట్టి నరసయ్య వార్డు మెంబర్లు బీసీ సంఘం నాయకులు రామడుగు మండల ఇన్చార్జ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తడగొండ శంకర్ సీనియర్ నాయకులు నాగి శేఖర్ తడగొండ అశోక్ అనిల్ అమోస్ శంకర్ రాజు లక్ష్మణ్ త్రినేత్ర వర్మ శేఖర్ లక్ష్మణ్ కనకయ్య ప్రణయ్ కనకయ్య మల్లేశం రామడుగు శాఖ అధ్యక్షుడు జగన్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.





# రీబర్త్ సినిమాకు కళాకారుల ఎంపిక పూర్తి

**నీలగిరి వార్త, గోదావరిఖని :**

కరీంనగర్ పెద్దపల్లి మంచిర్యాల, ఆసిఫాబాద్, జిల్లాల నుంచి భారీ సంఖ్యలో కళాకారులు పాల్గొన్న ఆడిషన్స్ సోమవారం నాడు (06-07-2026) స్నేహ సాహితి గ్రంథాలయం, మార్కండేయ కాలనీ, గోదావరిఖని లో ఆసవి క్రియేషన్స్ - అమేజింగ్ స్టార్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించబోవు చిత్రం "రీబర్త్- మరో జన్మ ఉందో లేదో "లికోసం ఆడిషన్స్ విజయవంతంగా నిర్వహించడు ప్రసాద్ చారి వ్యక్తిగతంగా ఆడిషన్స్ నిర్వహించి, సినిమాకు అవసరమైన కీలక పాత్రలకు కళాకారులను ఎంపిక చేశారు.నిర్మాత అశోక్ వేముల మాట్లాడుతూ, "ఈ ప్రాంతంలో అద్భుతమైన కళాకారులు ఎంతోమంది ఉన్నారు. సినిమాకు అనువైన అనేక లొకేషన్లు కూడా ఇక్కడ సులభంగా అందుబాటులో ఉన్నాయి. మా రీబర్త్ మరుజన్మ ఉందో లేదో చిత్రం సందేశాత్మక ఇతివృత్తంతో తెరకెక్కుతోంది. త్వరలోనే షూటింగ్ ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రముఖులు, దర్శకులు, నిర్మాతలు, సాహిత్యవేత్తలు, నటీనటులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వారందరికీ నిర్మాత ఆసవి క్రియేషన్స్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము.